సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం 09 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 191
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## రాముడి జన్మస్థలం నేపాల్

**శివుడూ.. విశ్వామిత్రుడు కూడా మావారే**
**నేపాల్ ప్రధాని ఓలి వివాదస్పద వ్యాఖ్యలు**

ఖాట్మండ్,జూలై8(సాక్ష్యం): శ్రీ రాముడు నేపాల్ వాసి అని, ఇక్కడే పుట్టాడని ఆయన జన్మస్థలంపై నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాముడు తమ దేశంలోనే జన్మించాడని ఆయన పేర్కొన్నారు. అలాగే

మిగతా 2 లో..



## రాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి పేర్లు తప్పుగా ఉచ్చారణ

**ఛత్తీస్‌గడ్ పర్యటనలో ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి విమర్శలు**

రాయ్‌పూర్,జూలై8(సాక్ష్యం): ఛత్తీస్‌గఢ్‌లోని ఓ సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ పేర్లను తప్పుగా ఉచ్చరించారు. ఈ అంశంపై బీజేపీ నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు.

మిగతా 2 లో..

# 596.61కోట్లు ఇవ్వండి

## జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించండి

- సరిపడా యూరియా విడుదల చేయండి
- నడ్డా, పీయూష్ గోయల్‌లకు సీఎం విజ్ఞప్తి
- ఢిల్లీలో బిజీగా సీఎం రేవంత్ రెడ్డి
- పలువురు కేంద్రమంత్రులతో భేటీ





న్యూఢిల్లీ,జూలై8(సాక్ష్యం): న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ- అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయా÷-యరు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల

మిగతా 2 లో..

# అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం

## మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

### ఆరు గ్యారెంటీలు..420 హామీలో మోసం

**నీళ్లు ఆంధ్రాకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు సొంతవారికి..**

**ప్రెస్‌క్లబ్ వద్ద కేటీఆర్ ఎద్దేవా**





హైదరాబాద్,జూలై8(సాక్ష్యం): తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే÷-చీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో

మిగతా 2 లో..



# జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమే

## అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం

- కేటీఆర్ లెక్కలకు సమాధానం ఉంది
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- కేటీఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు
- మానుకోటలో ఇళ్ల పట్టాల పంపిణీ

మహబూబాబాద్,జూలై8(సాక్ష్యం): బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్దంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం

మిగతా 2 లో..

## కేటీఆర్ డ్రామాలు కట్టిపెట్టాలి

- చర్చించాలంటే అసెంబ్లీకి రావాలి
- దమ్ముంటే కేసీఆర్‌ను తీసుకుని రా
- కేటీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్,జూలై8(సాక్ష్యం): కేటీఆర్‌పై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కెటిఆర్ డ్రామాలు ఆడడం ఆపేయాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో కలిసి ఆయన మంగళవారం అసెంబ్లీ వద్ద విలేకరుతో మాట్లాడారు. కేటీఆర్ ప్రెస్‌క్లబ్‌కు వచ్చి మాట్లాడిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి వచ్చి చర్చించే దమ్ముంటే కేసీఆర్‌ను తీసుకుని రావాలని సవాల్ విసిరారు. కేటీఆర్ స్థాయికి

మిగతా 3 లో..



# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

## నర్సింగ్ విద్యార్థులకు జర్మన్ భాషా బోధనపై చర్చ

హైదరాబాద్,జూలై8(సాక్ష్యం): జర్మనీ ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్లేస్‌మెంట్ అధికారుల ప్రతినిధి బృందం మంగళవారం తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి డా.వివేక్ వెంకట స్వామితో సమావేశమయ్యారు. శాఖ ముఖ్య కార్యదర్శి, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ దాన కిషోర్, తదితరులు పాల్గొన్నారు. ఈ బృందంలో శ్రీమతి బియాంకా మరియా కుంజ్, శ్రీమతి డిజెజ్నా హర్టిక్, అబ్దుల్‌రహ్మాన్ అల్తాహ్లేహ్ పాల్గొన్నారు. వీరితో పాటు- ఏఒ ఇండియా నుండి సీనియర్ ప్రతినిధులు కూడా ఉన్నారు. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీ, తెలంగాణ ప్రభుత్వం మధ్య ఉమ్మడి చొరవ అయిన ట్రిపుల్ విన్ ప్రాజెక్ట్ లో భాగంగా ఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో ఉంది. జర్మనీ అంతటా ఉన్న ప్రఖ్యాత ఆరోగ్య సంరక్షణ సంస్థలలో తెలంగాణ నుండి అర్హత కలిగిన నర్సులకు ఉచిత జర్మన్ భాషా శిక్షణ, ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం.ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, నర్సింగ్, ఇతర రంగాలకు, ముఖ్యంగా జర్మనీ ఆస్బిల్‌డంగ్ ప్రోగ్రామ్ కింద

మిగతా 3 లో..

## రైల్‌రోకో ట్రైలర్ మాత్రమే

**42శాతం బిసి రిజర్వేషన్లపై కవిత**

హైదరాబాద్,జూలై8(సాక్ష్యం): స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకపోతే ఒక్క రైలు చక్రాన్ని కూడా ముందుకు కదలనివ్వబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. తెలంగాణలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేస్తున్న మోసానికి నిరసనగా, బిసి బిల్లులను రాష్ట్రపతి

మిగతా 2 లో..



## భద్రాచలం ఇవో రమాదేవిపై ఏపీలో దాడి

### పురుషోత్తమపట్నం భూ ఆక్రమణదారుల ముష్కరదాడి

**హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు**

భద్రాచలం,జూలై8(సాక్ష్యం): భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి ఇవోపై ఎపిలో దాడి జరిగింది. స్వామి వారి భూ ఆక్రమణలను అడ్డుకున్నందుకు దాడి చేశారు. దీంతో దాడిలో ఇవో రమాదేవి తీవ్రంగా గాయపడగా ఆమెను ముటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని పురుషోత్తపట్నంలో ఉన్న ఆలయ భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు ఆలయ ఈవో రమాదేవి వెళ్లారు. దీంతో ఆమెపై గ్రామస్థులు దాడి చేశారు. ఈవోతో పాటు- ఆలయ సిబ్బందిపైనా ఆక్రమణదారులు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్పృహ తప్పి పడిపోయిన ఈవోను ఆలయ సిబ్బంది భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమెతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వినీల్ అస్వస్థతకు

మిగతా 3 లో..

# సంపాదకీయం

## ఎన్‌డిఎ పక్షాల డమ్మీ పాత్ర!

పేరుకే ఎన్‌డిఎ పాలన అయినా..కేవలం మోడీ పాలనే సాగుతోంది. వరుసగా మూడో దఫా మోడీ ప్రధాని కావడానికి ఎన్‌డిఎ పక్షాల మద్దతు అవసరం అయినా...పాలనా పగ్గాలు మోడీ చేతుల్లోనే ఉన్నాయి. మోడీ కనుసన్నల్లోనే పాలన సాగుతోంది. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలతో ఏ విసయంలోనూ చర్చలు సాగడం లేదు. గతంలో వాజ్‌పేయ్ హయాంలో తరచూ ప్రధాన అంశాలపై చర్చించేవారు. కానీ ఇప్పుడు పదేళ్లలో ఎలా ఉండే ఇప్పుడూ అలానే ఉంది. ఎన్‌డిఎ పక్షాలు కూడా ఇదేమిటని అడిగే ధైర్యం చేయడం లేదు. ప్రధాన సమస్యలపైన చర్చకు పట్టపబట్టడం లేదు. చంద్రబాబు లౌక్యంగా ఎపి వరకే పరిమితం అయ్యారు. నితీశ్ కుమార్ బీహార్‌కు పరిమితం అయ్యారు. ఎపిలో మిర్చి, మామిడి, ధాన్యం ధరల సమస్యలు వస్తున్నా జాతీయ విధానం గురించి చర్చించే ఆలోచన చేయడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇలా విద్య,వైద్యం, మౌళిక వసతులు, రోడ్లు తదితర అంశాల పై జాతీయస్థాయిలో చర్చించి ప్రజలకు అనువైన నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కేవలం డమ్మీ పాత్ర పోషిస్తున్నాయి. విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది. ఇప్పుడున్న విద్యావిధానం ఉద్యోగాలను, ఉపాధిని చూపడం లేదు. విదేశాలకు వెళ్లి చదువుకుందామనుకుంటే ఖరీదైనదిగా ఆమరింది. దేశంలో విద్య ఖరీదైనదిగా మారింది. విదేశీ విద్య కూడా ఖరీదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించే లా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. విదేశీ విద్యకోసం రుణాలకు వెళ్లే వారికి నేరుగా రుణాలు లభ్యం కావడం లేదు. సవాలక్ష కొర్రీలు పెట్టి బ్యాంకులు తిరస్కరిస్తున్నాయి. మరోవైపు భారత ఆర్థికవ్యవస్థ కుదేలు కావడంతో పాటు,ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. బంగారం అడ్డూఅదుపు లేకుండా పెరిగి పోతున్నా కారణాలు పట్టించుకుని చర్చించడం లేదు. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీతో సామాన్యులు కుదేలవుతున్నారు. వారిని ఎవ్వరూ పట్టించు కోవడం లేదు. మందుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాలనుకునే వారికి డాలర్ మారకం 86 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజలు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళుతుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికి తోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతంగా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు.దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో,నామమాత్రపు వడ్డీతో రుణాలు ఇచ్చేలా విధానాలు సరళీకరించాలి. అందుకు కేద్రం వడ్డీ భరించే పథకాన్ని ప్రవేశ పెడితే మరీ మంచిది. ఈ అంశాలను చర్చించే ధైర్యం ఎన్‌డిఎ పక్షాలు చేయకపోవడం దారుణం కాక మరోటి కాదు.

# 596.61కోట్లు ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అఅలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ–అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ – వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ – బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ – విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు– చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ – బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో–డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమే



మొదటిపేజీ తరువాయి..

నిర్మించి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్‌ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్‌ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు– దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు– కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ–కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు– చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళ్ళు, ఊరు బాగుంటు–ంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం



మొదటిపేజీ తరువాయి..

రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్ధంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు.రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు. సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.

## రైల్‌రోకో ట్రైలర్ మాత్రమే

మొదటిపేజీ తరువాయి..

ఆమోదించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ నెల 17వ తేదీన రైల్ రోకో నిర్వహిస్తున్నట్లు– ప్రకటించారు. రైల్ రోకో కేవలం –ట్రైలర్ మాత్రమేనని, బిల్లును ఆమోదించకపోతే భవిష్యత్తులో నిరవధికంగా రైల్ రోకోను నిర్వహిస్తామని హెచ్చరించారు. బిసి రిజర్వేషన్ల బిల్లుపై మంగళవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి కవిత మాట్లాడారు. రైల్ రోకోకు మద్దతు, బిసి రిజర్వేషన్ల అమలు విషయంలో అన్ని పార్టీలకు లేఖలు రాస్తానని తెలిపారు. తాము ఒబిసిని అని చెప్పుకునే ప్రధాని మోదీకి ఆ వర్గాలకు న్యాయం చేసే అవకాశం లభించిందని, తెలంగాణ అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో అమలవుతున్న 69 శాతం రిజర్వేషన్ల తరహాలో తెలంగాణ బిసి బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని ప్రతిపాదించారు.



## రాముడి జన్మస్థలం నేపాల్

మొదటిపేజీ తరువాయి..

భగవాన్ శంకర్, విశ్వామిత్ర మహర్షి కూడా ఇక్కడే పుట్టారని అన్నారు. అందుకు తగిన ఆధారాలు ఉన్నాయని అన్నారు. కాఠ్‌మాండులో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఓలి పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీరాముడు నేపాల్‌లోనే జన్మించాడని ఓలి పునరుద్ఘాటించారు. వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే తాను ఈ మాట చెబుతున్నానని తెలిపారు. ఈవిషయం ప్రచారం చేయడానికి దేశ ప్రజలు ఏమాత్రం సంకోచించవద్దని పిలుపునిచ్చారు. రామ జన్మస్థలంపై ఎవరైనా వేరే కథలను ఎలా సృష్టించగలరని ప్రశ్నించారు. రాముడు పుట్టిన స్థలం నేపాల్‌లోనే ఉందని, అది ఇప్పటికీ అక్కడే ఉందన్నారు. దీన్ని తాము అంతగా ప్రచారం చేయలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. అది కొందరిని బాధిస్తుందని తాను భావిస్తున్నానన్నారు. ఈసందర్భంగా ఆయన శివుడు, విశ్వామిత్రుడు కూడా తమ దేశంలోనే జన్మించారని పేర్కొన్నారు. ఇది తాను సొంతంగా చెబుతున్నది కాదని, వాల్మీకి రాసిన రామాయణంలోనే ఇది కూడా ఉందన్నారు. ఇక, గతంలోనూ ఓలి ఇలాంటి వివాదాస్పద ప్రకటనలే చేశారు. 2020లో అయోధ్య తమ దేశంలోని చిత్వాన్‌లోని థోరిలో ఉందని పేర్కొన్నారు. ఇక్కడే రాముడు పుట్టాడని ఆయన అన్నారు. అలాగే దశరథుడు పుత్రకామేష్టి యాగం చేసిన ప్రాంతం కూడా తమ దేశంలోనే ఉందన్నారు. అప్పట్లో ఓలి చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈక్రమంలో నేపాల్ విదేశాంగ శాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. ఎవరి మనోభావాలు దెబ్బతీయడానికి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేసింది. రాముడు జన్మస్థలంపై అనేక అభిప్రాయాలు ఉన్నాయని.. రామాయణంపై విస్తృతమైన సాంస్కృతిక, భౌగోళిక అధ్యయనం జరపాల్సిన అవసరం ఉందని మాత్రమే చెప్పారని తెలిపింది.

## రాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి పేర్లు తప్పుగా ఉచ్చారణ

మొదటిపేజీ తరువాయి..

రాయ్‌పూర్‌లోని సైన్స్ గ్రౌండ్‌లో జరిగిన ప్రసంగానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో ఖర్గే రాష్ట్రపతిని 'ముర్మా జీ' అని ఉచ్చరించారు. అయితే.. ఆయన వెంటనే సరిదిద్దుకుని 'ముర్ము' అని పలికారు. కొన్ని సెకన్ల తర్వాత.. మళ్ళీ మాజీ రాష్ట్రపతి పేరును తప్పుగా ఉచ్చరించారు. 'కోవింద్' ను 'కోవిడ్' అని పలికారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పెద్ద ఎత్తున చెట్ల నరికివేత అంశంపై మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే ఈ తప్పు చేశారు. బీజేపీ, దాని పారిశ్రామిక మిత్రులు భూమిని లాక్కుంటున్నారని ఆయన ఆరోపించారు.'మన నీరు, అడవి, భూమిని కాపాడుకోవాలి. మనం ఐక్యంగా ఉండాలి. వారు (బీజేపీ) (ద్రౌపది) ముర్మాను రాష్ట్రపతిగా, (రామ్ నాథ్) కోవిడ్ (కోవింద్)ను రాష్ట్రపతిగా చేశామని అంటున్నారు. కానీ మన వనరులను, మన అడవి, నీరు, భూమిని దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారు. నేడు, అదానీ, అంబానీ వంటి వ్యక్తులు దానిని స్వాధీనం చేసుకుంటున్నారని ఖర్గే వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చీఫ్ పై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆయన చేసిన తప్పును మహిళా, దళిత, గిరిజన వ్యతిరేకి అని అభివర్ణించింది. బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షురాలు ద్రౌపది ముర్ముపై అభ్యంతరకరమైన పదాలను ఉపయోగించారు. మొత్తం గిరిజన సమాజం దీనిని ఖండిస్తోంది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ను ఉద్దేశించి కూడా ఆయన కోవిడ్ లాంటి పదాలను ఉపయోగించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ముర్మా జీ అని, కోవింద్ జీని కోవిడ్ జీ అని పిలవడం కాంగ్రెస్‌కు ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల తీవ్ర ద్వేషాన్ని తెలియజేస్తుందని అన్నారు.



# కేటీఆర్ డ్రామాలు కట్టిపెట్టాలి

మొదటిపేజీ తరువాయి..

తగ్గట్లుగా మాట్లాడాలని.. చిల్లర చేష్టలు మానుకోవాలని హెచ్చరించారు. కేసీఆర్ లెటర్ ఇస్తే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చినట్లే ఏక కాలంలో రైతు రుణమాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వమని చెప్పారు. కేటీఆర్‌వి చిల్లర ప్రయత్నాలు అని విమర్శించారు. కేటీఆర్‌ని చూస్తే జాలి వేస్తోందని ఎద్దేవా చేశారు. కేటీఆర్ చర్చించడానికి అసెంబ్లీ ఉందని గుర్తుచేశారు. కేసీఆర్ కంటే రేవంత్‌రెడ్డిది పెద్ద స్థాయి అని ఉద్ఘాటించారు. కేటీఆర్‌కి దమ్ముంటే కేసీఆర్‌ని అసెంబ్లీకి తీసుకురావాలని సవాల్ విసిరారు. తమకి అనుకూలంగా రాస్తే అందరి మీడియా, వ్యతిరేకంగా రాస్తే ఆంధ్రా మీడియానా అని ప్రశ్నించారు. ఆంధ్రజ్యోతి తెలంగాణ ఉద్యమానికి ఏం చేసిందో కేసీఆర్‌ని అడిగితే తెలుస్తోందని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. తెలంగాణ మీ జాగీరా?. సాగరహారం జరుగుతుంటే ఎక్కడ ఉన్నారు. సాగరహారం జరిగిన రోజుల్లో మీ మొహాలు ఎక్కడున్నాయి. తెలంగాణ ఉద్యమంలో కొట్లాడిన వాళ్లం మేము. సారా అమ్ముతారు జై తెలంగాణ అంటారు. ఫోన్ ట్యాపింగ్ చేస్తారు.. జై తెలంగాణ అంటారు. బీఆర్ఎస్ పేరు పెట్టుకున్నాక తెలంగాణతో మీకు సంబంధం ఏంటి?. నీ చెల్లి కవిత ఫోన్‌ని ట్యాపింగ్ చేసి అణగదొక్కావ్. మీ చెల్లి వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం ఉందా?. తెలంగాణ ప్రజలను మోసం చేసిన దొంగలు మీరు. రేవంత్‌రెడ్డితో పోలిక పెట్టుకోవడానికి అర్హతే లేదు మీకు. నమ్మించి మోసం చేయడమే మీ అయ్య సంస్కృతి. ఆంధ్రా తెలంగాణ అంటూ సెంటిమెంట్ రెచ్చగొడుతున్నారు. వాళ్లకి అనుకూలంగా ఉంటే మంచి మీడియానా? లేకపోతే చెడ్డ మీడియానా?. బీఆర్ఎస్ పార్టీని మీ నలుగురు తప్ప.. ఎవరూ సపోర్ట్ చేయడం లేదు. కేసీఆర్‌కి రావడం చేతకాక బచ్చగాడిని పంపుతారా. మాకు సానుభూతి ఉంది కాబట్టే హాస్పిటల్‌కి వెళ్లి కేసీఆర్‌ని పరామర్శిస్తున్నాం. బావ, బామ్మర్దులతో పాటు చెల్లి ఇప్పుడు పోటీలోకి వచ్చింది. అందరూ కలిసినా రేవంత్‌ని ఏం చేయలేకపోయారు. పిచ్చిమాటలు మాట్లాడితే మా తడాఖా చూపిస్తాం. మొన్నటి ఎన్నికల్లో కేటీ-ఆర్ ఫోన్ ట్యాపింగ్ చేయకపోతే కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు-వచ్చేవి' అని అద్దంకి దయాకర్ ధీమా వ్యక్తం చేశారు.

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

హైదరాబాద్,జూలై8(సాక్ష్యం): అమెరికాలోని గ్రీన్‌కౌంటీలో జరిగిన రోడ్డు

# భద్రాచలం ఇవో రమాదేవిపై ఏపీలో దాడి

మొదటిపేజీ తరువాయి..

"గురికావడంతో అతడికి కూడా చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం వాళ్లిద్దరూ కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన 889 ఎకరాల భూమి ఉంది. చాలా కాలంగా ఇది ఆక్రమణలకు గురి అయింది. ఈ వ్యవహారంలో ఏపీ హైకోర్టు దేవస్థానానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆలయ భూములకు సంబంధించి దేవస్థానానికి పట్టాదారు పాసు పుస్తకాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో నిర్మాణాలు చేపట్టవద్దని అడ్డుకునేందుకు వెళ్లిన ఈవోతో పాటు ఆలయ సిబ్బందిపై గ్రామస్థులు కర్రలతో దాడి చేశారు. ఆలయ ఈవోపై దాడిని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఖండించారు. దేవస్థాన భూముల ఆక్రమణలపై అడిగేందుకు వెళితే దాడి చేయడం సరికాదన్నారు. దాడి చేసిన వారిపై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.



# బిఆర్ఎస్ నిలదీస్తే గానీ కదలరా?

హైదరాబాద్,జూలై8(సాక్ష్యం): ఎట్టకేలకు కల్వకుర్తి మోటార్లు ఆన్ చేసి నీళ్లు విడుదల చేయడం బిఆర్ఎస్ , కెసిఆర్ విజయం అని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ నిలదీస్తే గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో కదలిక రాదా..తాము ప్రశ్నిస్తే తప్ప రైతుల నీటి సమస్యలు గుర్తు రావా..అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రేవంత్‌రెడ్డి రైతుల నోరు కొడుతున్నారు.. కడుపు కొడుతున్నరు అంటే గాని ఆలోచన రాదా..లక్షలాదిగా రైతులతో తరలి వచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటే గాని చలనం ఉండదా..? అని నిలదీశారు. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరదను ఒడిసిపట్టాల్సింది పోయి, విడిచిపెట్టడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఇకనైనా రాజకీయకక్ష సాధింపు చర్యలపై దృష్టి పెట్టడం మానేసి రైతాంగంపై దృష్టి సారించాలని హితవు పలికారు. కల్వకుర్తి వలే, కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి, రిజర్వాయర్లు నింపి పొలాలకు నీళ్లు మళ్లించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ ఎపిఒలకు మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం శోచనీయం అని మాజీ మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు. చేసిన పనికి వేతనాలు రాక ఉపాధి హామీ సిబ్బంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ కుటు-ంబ పోషణ భారమై సతమతమవుతుంటే ఈ ప్రభుత్వం పట్టనట్లు- వ్యవహరించడం దుర్మార్గం అని ఎక్స్ వేదికగా మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి మనోవేదనకు గురై ఉపాధి హామీ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రావడం విచారకరం అని ఆవేదన వ్యక్తం చేశారు.

# మంత్రి వివేక్‌తో జర్మనీ బృందం భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఐటీఐ విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేలా ఇటువంటి అంతర్జాతీయ సహకారాలను విస్తరించడం యొక్క ప్రాముఖ్యతలను తెలియజేశారు. సహకారానికి కొత్త మార్గాలను ప్రారంభించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. సంస్థ భవిష్యత్తులో ఇటు-వంటి ప్రాజెక్టులను చురుకుగా కొనసాగి అమలు చేస్తుందని తెలిపారు. ప్రస్తుత నియామక ప్రక్రియలో భాగంగా ప్రతినిధి బృందం జూలై 9 నుండి 17 వరకు బేగంపేటలోని పర్యాటక భవన్‌లో తెలంగాణ నర్సుల ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. జూలై 2024లో ఇంటర్వ్యూ చేయబడిన 2024 బ్యాచ్ కింద ఎంపికైన నర్సులు ఇ1-స్థాయి జర్మన్ భాషా శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారు. వీసా, డిప్లాయ్‌మెంట్ ఫార్మాలిటీ-లు పూర్తయిన తర్వాత అక్టోబర్-నవంబర్ 2025 నాటికి జర్మనీకి వెళ్తారని తెలిపారు. బృందం సందర్శనలో భాగంగా, తార్నాకలోని నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థులతో కూడా కలిసారు, అక్కడ వారు జర్మనీలో భారతీయ నర్సులకు తగు జీతంతో పాటు- ఇతర ప్యాకేజీలు, కుటుంబ వీసా స్పాన్సర్‌షిప్, దీర్ఘకాలిక సెటిల్‌మెంట్ ఎంపికలతో సహా విస్తారమైన కెరీర్ అవకాశాలను వివరించారు. ఈ ఇంటరాక్టివ్ సెషన్‌కు విద్యార్థులు, అధ్యాపకుల నుండి ఉత్సాహభరితమైన స్పందన లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర, ప్రభుత్వం అందిస్తున్న అంతర్జాతీయ అవకాశాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విదేశీ కెరీర్ మొబిలిటీని ప్రోత్సహించడంలో, స్థిరమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు, నైతిక నియామక కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని నైపుణ్యం కలిగిన యువతకు ప్రపంచ ఉపాధి మార్గాలను తెరవడంలో కీలక పాత్ర పోషిస్తోంది.


**రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.**
హెచ్.నం. 3-4-1005/2/1, ఇంద్రాణి కాంప్లెక్స్, బర్కత్‌పుర, హైదరాబాద్-500 027

**రుణగ్రహీత/హామీదారులు & సాధారణ ప్రజలకు వేలం అమ్మకపు నోటీసు**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనల సెక్షన్ 8 (6) & 9 (1) కింద నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం.**
టు, **1. రుణగ్రహీత మరియు హామీదారు:** శ్రీ.కె.సోల్కర్ రెడ్డి స/ఓ శ్రీ.కె.వాసుదేవ రెడ్డి, ఇంటి నంబర్ 6-2-16, శివరాంపల్లి, రాజేంద్ర నగర్, హైదరాబాద్ 500 052. **2.తనఖా కమ్ గ్యారెంటర్:** శ్రీమతి.కె. అరుణ W/o శ్రీ.కె.వాసుదేవ రెడ్డి, ఇంటి నెం 6-2-16, శివరాంపల్లి, రాజేంద్ర నగర్, హైదరాబాద్ 500 052. **3. రుణగ్రహీత మరియు హామీదారు:** శ్రీ.కె.వాసుదేవ రెడ్డి, ఇంటి నెం 6-2-16, శివరాంపల్లి, రాజేంద్ర నగర్, హైదరాబాద్ 500 052.
**ఆస్తి వేలం షెడ్యూల్ సమయం:**
టెండర్ ఫారాల అందుబాటు: **బర్కత్‌పుర బ్రాంచ్‌లో** పని రోజుల్లో 31/07/2025 నుండి 01/08/2025 వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 05.30 వరకు.
క్లోజ్డ్ బిడ్‌లను సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం: 02/08/2025న సాయంత్రం 04.00 వరకు.
**తనిఖీ/ధృవీకరణ తేదీ: 04/08/2025 ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 02.30 వరకు**
**EMD చెల్లింపు: రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ తరపున** DD/BPO.
**క్లోజ్డ్ బిడ్‌లను తెరవడం: 06/08/2025 ఉదయం 11.00 గంటలకు**
**వేలం స్థలం & సమయం: 06/08/2025 ఉదయం 11.30 గంటలకు రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బర్కత్‌పుర బ్రాంచ్, హైదరాబాద్**
**రిజర్వ్ ధర: రూ. 42,00,000/- EMD: రూ. 4,20,000/-**
ప్రియర్ ఎన్‌కంబ్రెన్స్: రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బర్కత్‌పుర బ్రాంచ్, హైదరాబాద్
**వేలం ఆస్తి: తనఖా పెట్టిన ఆస్తులు: శ్రీమతి కె. అరుణకు చెందిన ఆస్తి షెడ్యూల్ (సేల్ డీడ్ నం.270/2002)**
తెలంగాణ రాష్ట్రం, రాజేంద్ర నగర్ మండలం మరియు మునిసిపాలిటీ, కాటేదాన్ గ్రామం (శివరాంపల్లి), హైదరాబాద్, సర్వే నెం.149లోని రెసిడెన్షియల్ బిల్డింగ్ ప్రాపర్టీ బేరింగ్ ప్లాట్ నెం.7, మున్సిపల్ నెం.6-2-16 లోని 196.00 చదరపు గజాలు లేదా 163.85 చదరపు మీటర్లు యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్, సరిహద్దులుగా :- ఉత్తరం: 15' అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.8, తూర్పు: 20' అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం.16
నిబంధనలు మరియు షరతులు :
1. వేలం "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదయితో ఉందో అది" ప్రాతిపదికన నిర్వహించడం జరుగుతుంది.
2. అమ్మకం సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద సూచించబడిన నియమాలు/షరతులకు లోబడి ఉంటుంది.
3. దరఖాస్తు కోసం బిడ్ ఫారమ్ కోసం కొనుగోలుదారు మా రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బర్కత్‌పుర బ్రాంచ్‌లో అందుబాటులో ఉన్న పూర్తి నిబంధనలు మరియు షరతులను పరిశీలించాలి.
**తేది: 05/07/2025**
**ప్రదేశం: హైదరాబాద్**
**పి. ఆదినారాయణ రెడ్డి**
**అధీకృత అధికారి/చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్**
**రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బర్కత్‌పుర, హైదరాబాద్**


## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి టిడబ్ల్యూజెఎఫ్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన కొండా

వరంగల్ ,జులై8 ( సాక్ష్యం న్యూస్ ) : జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నూతన కమిటీ మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును తన నివాసం రాంనగర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన జర్నలిస్టులతో కొండా మురళి మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు అవినీతి పెరిగిపోతుందని దానిని అరికట్టేందుకు మీడియా ప్రధాన భూమిక పోషించాలన్నారు. ఈ సందర్భంగా రాజకీయాలు ఏమున్న ప్రజల క్షేమం కోరి జర్నలిస్టులు ప్రభుత్వాన్ని



ఎప్పటికప్పుడు తట్టి లేపాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని డబుల్ బెడ్ రూములు విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకొని అందజేస్తామని అన్నారు. జర్నలిస్టులకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఈ సందర్భంగా కొండ మురళి జర్నలిస్టులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు జక్కుల విజయకుమార్ బొట్ల స్వామి




దాస్, ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్, సహాయ కార్యదర్శి భావాండ్ల పెల్లి కిరణ్ కుమార్, బాధం సురేష్ , ఉపాధ్యక్షుడు స్వామినాథన్ , సీనియర్ జర్నలిస్ట్ సాదిక్ పాష,కోశాధికారి బానోత్ సురేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పాలడుగుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### 10 గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలి విలేకరుల సమావేశంలో జూలకంటి

మిర్యాలగూడ డివిజన్ జూలై 08 (సాక్ష్యం న్యూస్) కార్మిక కర్షక రైతన్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు దాటిందని అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసి ప్రజలపై భారాలు మోపుతున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వాలకు తీసుపోనీ విధంగా ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. కార్మిక హక్కులను



కాలరాసేందుకు కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడులను అమలు చేస్తుందని విమర్శించారు. కొత్త చట్టాల వల్ల కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ఈ చట్టాలు ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలలో కొత్త చట్టాలు అమలు చేసేందుకు చూడడం సరైనది కాదు అన్నారు. మోడీ చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నామని ఒకపక్క చెపుతూనే మరొక తెలంగాణలో 10 విధానాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే ఆ ఆలోచనలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త చట్టాల రద్దు కోసం నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కర్షకులు రైతులు ఉద్యోగులు ఉపాధి కూలీలు సంఘటిత అ సంఘటితంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, నాయకులు బావాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణ రావు, కోటి రెడ్డి, పిల్లుట్ల సైదులు చౌగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


**ICICI Home Finance** | **కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా**
బ్రాంచ్ ఆఫీస్: డోర్ నం. 23-8-156/ఏ, మొదటి అంతస్తు, ఆర్.ఆర్. ఎన్‌క్లేవ్, న్యూ బాలాజీ కాలనీ, ఏ.ఐ.ఆర్. బైపాస్ రోడ్, ఐసిఐసిఐ బ్యాంక్ పైన, తిరుపతి-517502
**ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి నోటీసు**

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8)r/w రూల్ 9 (1)తో చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద ప్రైవేట్ ఒప్పందం ద్వారా స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు
క్రింద పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తి అమ్మకం కోసం ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ICICI HFC) అనేక ఇ-వేలాలను నిర్వహించింది, అయితే, అటువంటి ఇ-వేలాలన్నీ విఫలమయ్యాయి. ఇప్పుడు, ఆసక్తిగల కొనుగోలుదారు కొనుగోలు చేయడానికి రూ. 10,00,000/- ఆఫర్‌తో ICICI HFCని సంప్రదించారు . ICICI హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని, క్రింద ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం ప్రైవేట్ ఒప్పందం ద్వారా **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయని ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | పి వెంకటేష్ (రుణగ్రహీత) పి రాణి (సహ-రుణగ్రహీత) Lan No. LHTRU00001370984 | డి.నం. 23-524, అసెస్‌మెంట్ నం. 10080236022 - రిజి, బార్బర్స్ కాలనీ, ప్లాట్ నం. 98, వార్డ్ నం. 23, చిత్తూరు మున్సిపాలిటీ నం. 77, గండ్లపల్లి గ్రామం, చిత్తూరు అర్బన్ మండలం, చిత్తూరు ఉప-జిల్లా, చిత్తూరు జిల్లా. | రూ. 19,36, 393.00/- జులై 03, 2025 | రూ. 10,00, 000/- / రూ. 1,00, 000/- | జులై 18, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | జులై 25, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | జులై 24, 2025 సా॥ 04:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో జులై 24, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో జులై 24, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లను సమర్పించమని సాధారణ ప్రజలను కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లు ICICI HFCకి అందకపోతే, తనఖా పెట్టిన ఆస్తిని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(8) r/w రూల్ 9 (1) ప్రకారం సదరు ఆసక్తిగల కొనుగోలుదారుకు విక్రయించడం జరుగుతుందని ఇందుమూలంగా తెలియజేయబడింది.
తనిఖీ, అమ్మకం నిబంధనలు మరియు షరతులు లేదా బిడ్‌ల సమర్పణకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.
తేదీ : జులై 09, 2025
ప్రదేశం : చిత్తూరు
**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106



**ICICI Home Finance** | **కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా**
బ్రాంచ్ ఆఫీస్: డోర్ నం. 23-8-156/ఏ, మొదటి అంతస్తు, ఆర్.ఆర్. ఎన్‌క్లేవ్, న్యూ బాలాజీ కాలనీ, ఏ.ఐ.ఆర్. బైపాస్ రోడ్, ఐసిఐసిఐ బ్యాంక్ పైన, తిరుపతి-517502
**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల విక్రయానికి నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (సి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | మబ్బు సుధీర్ (రుణగ్రహీత) ఎం లావణ్య (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHTRU00001278467 & LHTRU00001278468 | డోర్ నం. 19-3-1/K2 (అసెస్‌మెంట్ నం. 1012018621), ఎస్.నం. 6, ఇప్పుడు సర్వే నం. 6/1, మున్సిపల్ 19వ వార్డ్, చిత్తూరు జిల్లా. శ్రీ బాలాజీ రిజి. జిల్లా. తిరుపతి ఉప-జిల్లా. తిరుపతి అర్బన్ మండలం | రూ. 1,70,59, 316/- జులై 04, 2025 | రూ. 2,61,71, 100/- / రూ. 26,17, 110/- | జులై 18, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జులై 25, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | జులై 24, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది.
తనఖాదారులు/ నోటీసుకు జులై 24, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో జులై 24, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ ఇ ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో జులై 24, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.
తేదీ : జులై 09, 2025
ప్రదేశం : తిరుపతి
**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106



**AXIS BANK LTD**
**లీగల్ & సపోర్ట్ టీమ్, రెండవ అంతస్తు, డోర్ నం. 31, పాత నం. 14, సౌత్ మాడ స్ట్రీట్, మైలాపోర్, చెన్నై-600 004**

**డిమాండ్ నోటీస్**

**(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్) లోని సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3(1) తో చదవబడిన సెక్షన్ 13(2) ప్రకారం)**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద దిగువ పేర్కొన్న రుణగ్రహీతలందరికీ బ్యాంక్ మీ పై చర్యలు ప్రారంభించిందని మరియు చట్టంలోని సెక్షన్ 13(2) కింద రిజిస్టర్డ్ పోస్ట్ Ack డ్యూ ద్వారా మీకు పంపిన క్రింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసులు డెలివరీ కాకుండా బ్యాంకుకు తిరిగిరావడం జరిగిందని ఇందుమూలంగా తెలియజేస్తున్నాము. ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు క్రింద పేర్కొన్న బకాయి ఉన్న రుణ మొత్తాన్ని బ్యాంకుకు చెల్లించాలని మీ అందరినీ కోరడం జరుగుతుంది, లేకుంటే బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (4) కింద దాని హక్కును వినియోగించుకుని వడ్డీలు మరియు ఖర్చులతో దాని బకాయిలను వసూలు చేయడానికి మీ అందరికీసంబంధించి తగిన చర్యలు తీసుకుంటుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆదేశాలు / మార్గదర్శకాల ప్రకారం ఈ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు, బ్యాంకుకు అందుబాటులో ఉన్న ఏ ఇతర పరిష్కారానికి భంగం కలిగించకుండా ఈ నోటీసు మీ అందరికీ సంబోధించబడిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు ఇచ్చిన రుణాన్ని తిరిగి చెల్లించడానికి భద్రతగా, మీరందరూ రుణ ఒప్పందాన్ని అమలు చేసారు మరియు క్రింద వివరించిన ఆస్తి యొక్క టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా సమానమైన తనఖాను కూడా సృష్టించారు: సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13 (8)పై దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాము, దీని ప్రకారం, సెక్యూర్డ్ రుణదాత యొక్క బకాయిలు, సెక్యూర్డ్ రుణదాత చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులను సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీకి ముందు మీరు ఎప్పుడైనా చెల్లించినట్లయితే, సెక్యూర్డ్ ఆస్తి బదిలీ లేదా అమ్మకం కోసం తదుపరి చర్యలు తీసుకోబడవు.

**SlNo:1:Ref No: AXIS/SARFAESI/SBB/MAY/2024-25** Date:23.05.2025.
**రుణగ్రహీత/హామీదారు పేరు: 1.** M/s. **హర్ష అల్లాయ్ కాస్టింగ్స్ (దరఖాస్తుదారు),** ప్రాతినిధ్యం వహిస్తున్న దాని యజమాని ద్వారా, D. హులుగప్ప షెడ్ నెం. 3, Sy. నం. 457, ఫేజ్-3, IDA పటాన్‌చెరు, సంగారెడ్డి, మెదక్, తెలంగాణ - 502319.2. శ్రీ. దరోజి హులుగప్ప (గ్యారంటర్) S/o. దరోజీ హుకీగప్ప, హెచ్.నెం. 14-24/64/4, కృష్ణదేవరాయ, నగర్, బీరంగూడ, అమీన్‌పూర్, పటాన్‌చెరు, తెలంగాణ - 502319.. **లోన్ నంబర్:** 1) 920030060504658, 2) 922060049552394. **NPA తేదీ:** 10-04-2025, **డిమాండ్ నోటీసు తేదీ:** 23.05.2025.. **బకాయి మొత్తం :** రూ. 50,67,571/- (రూపాయలు యాభై లక్షల అరవై ఏడు వేల ఐదు వందల డెబ్బై ఒకటి మాత్రమే) లోన్ A/c. 920030060504658 - 05.04.2025 నాటికి బకాయి ఉన్న మొత్తం (ఈ మొత్తంలో 05.04.2025 వరకు వడ్డీ కూడా ఉంది) మరియు రూ. 9,67,332.14/- (రూపాయలు తొమ్మిది లక్షల అరవై ఏడు వేల మూడు వందల ముప్పై రెండు మరియు పద్నాలుగు పైసలు మాత్రమే) రుణం కింద A/c. 922060049552394 -31.03.2025 నాటికి చెల్లించాల్సిన మొత్తం (ఈ మొత్తంలో 31.03.2025 వరకు వడ్డీ ఉంటుంది) మొత్తం రూ. 60,34,903.14/- (రూపాయలు అరవై లక్షల ముప్పై నాలుగు వేల తొమ్మిది వందల మూడు మరియు పద్నాలుగు పైసలు మాత్రమే) ఒప్పందాల రద్దు తర్వాత చెల్లించాల్సిన మొత్తాలు ఒప్పంద వడ్డీ రేటు ప్రకారం విధించని వడ్డీతో సహా,
**ఆస్తి వివరాలు:** మెదక్ జిల్లా పటాన్‌చెరు మండలం, కృష్ణ దేవరాయ కాలనీ, అమీన్‌పూర్ గ్రామంలో శ్రీ దరోజీ హులుగప్ప S/o దరోజీ హుకీగప్ప రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.13570/2005 పేరుతో Sy. నం. 746/ఇలోని ప్లాట్ నం. 42 యొక్క 150 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భాగం మరియు పార్శిల్ మొత్తం, మరియు వీటి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 41, దక్షిణం: ప్లాట్ నం.43, తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు పశ్చిమం: ఇతరుల భూమి.

**SlNo:2:Ref No: AXIS/SARFAESI/SBB/MAY/2024-25** Date:23.05.2025.
[illegible]

**SlNo:3:Ref No: AXIS/SARFAESI/SBB/MAY/2024-25** Date:23.05.2025.
[illegible]

**SlNo:4:Ref No: AXIS/SARFAESI/SBB/MAY/2024-25** Date:23.05.2025.
[illegible]

**SlNo:5:Ref No: AXIS/SARFAESI/SBB/JUN/2024-25** Date:04.06.2025.
[illegible]

**SlNo:6:Ref No: AXIS/SARFAESI/SBB/JUN/2024-25** Date:05.06.2025.
[illegible]

**SlNo:7:Ref No: AXIS/SARFAESI/SBB/JUN/2025-26** Date:12.06.2025.
[illegible]

**SlNo:8:Ref No: AXIS/SARFAESI/SME/MAY/2024-25** Date:06.06.2025.
[illegible]

తేదీ: 08-07-2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

## రాం నరసింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన లైన్స్ క్లబ్ సభ్యులు

చిట్యాల జులై 08( సాక్ష్యం న్యూస్ ):
నల్గొండ జిల్లా చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన చిట్యాల లయన్స్ క్లబ్ చాటర్ మెంబర్ కర్నాటి రాం నర్సింహారెడ్డి ఇటు వలె అనారోగ్యంతో మరణించారు. మంగళవారం రాం నర్సింహారెడ్డి పెద్దకర్మ



కార్యక్రమం సందర్భంగా చిట్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జనగాం రవీందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి ఉప్పల్ రెడ్డి, చిట్యాల లైన్స్ క్లబ్ మెంబర్స్ రేగుల గడ్డ నరసింహ గౌడ్, కొల్లోజు శ్రీకాంత్, నర్రా మోహన్ రెడ్డి, పొన్నం లక్ష్మయ్య, భాస్కర్ గౌడ్, రంగ వెంకన్న, కోనేటి ఎల్లయ్య, కంభంపాటి సతీష్, ఏర్పుల పరమేష్, అవినేని రమణయ్య, సైదులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించాలి

### క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం

### చిట్యాల లైన్స్ క్లబ్ అధ్యక్షులు జనగాం రవీందర్

చిట్యాల జులై 18( సాక్ష్యం న్యూస్ ):
నల్గొండ జిల్లా చిట్యాల మండలం వణిపాకల గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ చార్టర్ మెంబరు లయన్ రాం నరసింహారెడ్డి కర్నాటి అకాల మరణం







సందర్భంగా వారి జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ పనిపాకల పాఠశాలలో అధ్యక్షులు రవీందర్ గౌడ్ జనగాం చేతుల మీదుగా స్పోర్ట్స్ కిట్స్ బహూకరించనైనది. ఈ సందర్భంగా జనగాం రవీందర్ మాట్లాడుతూ రాం నరసింహ రెడ్డి అకాల మరణం మనందరికీ తీరని లోటు అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో ఉపయోగపడతాయి, విద్యార్థులు యుద్ధతో పాటు క్రీడలలో కూడా రాణించాలి. క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నరసింహ గౌడ్, కోశాధికారి శ్రీకాంత్ కొల్లోజు, నర్రా మోహన్ రెడ్డి, పొన్నం లక్ష్మయ్య గౌడ్, కంబంపాటి సతీష్, అవినేని రమణయ్య చౌదరి, గంగాపురం భాస్కర్ గౌడ్, కోనేటి ఎల్లయ్య, ఏర్పుల పరమేష్, రంగ వెంకటేశ్వర్లు, దంతూరి సైదులు తదితరులు హాజరైనారు.

## పాలమూరు రెడ్డి సేవ సమితి ద్వారా పేద విద్యార్థికి ఆర్థిక సహాయం

తిమ్మాజీపేట,జులై 18( సాక్ష్యం న్యూస్ ):
సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉన్న పాలమూరు రెడ్డి సేవ సమితి ద్వారా పేద విద్యార్థికి బిటెక్ చదువు కోసం 20 వేల రూపాయలు ఆర్థిక




సహాయం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ పేద రెడ్డి విద్యార్థులతో పాటు ఇతర వర్గాల పేద విద్యార్థులకు కూడా సేవ సమితి నుంచి సహాయం అందిస్తున్నామని, ఇందులో భాగంగానే బండమీదిపల్లి గ్రామానికి చెందిన యం. భాస్కర్ భాగ్య దంపతుల కుమార్తె అర్చన ఉన్నత చదువుకోసం 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. అలాగే గతంలో సేవా సమితి నుండి ఆర్థిక సహాయం పొందిన తిమ్మాజీపేట మండలం, అవంచ గ్రామానికి చెందిన పేద విద్యార్థి బీసం మనోహర్ రెడ్డి తన చదువు ముగించుకుని ఉద్యోగం లో చేరిన సందర్భంగా తన వంతు సహాయంగా పేద విద్యార్థులకు సహాయం చేయాలని తిరిగి సేవా సమితి కి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సేవా సమితి ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, కోశాధికారి మల్లు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ప్రచార కార్యదర్శి సురేందర్ రెడ్డి, సభ్యులు పరమేశ్వర రెడ్డి మనోహర్ రెడ్డి ని అభినందించారు.

## రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, జులై 08( సాక్ష్యం న్యూస్):
రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకునే



విధంగా అవగాహన కల్పిస్తుండడం పట్ల నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవానిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. అంతేకాక రోగులకు వారి సహాయకులకు, బంధువులకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పిస్తుండడం పట్ల కూడా ఆమె అభినందించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు,సిబ్బంది ఇలాగే మంచి వైద్య సేవలు అందించాలని చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్లు, రోగులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవాని తో ఆమె మాట్లాడి గత నెల ఎన్ని కాన్పులు చేశారని అడగగా....? రెండు కాన్పులు చేసినట్లు డాక్టర్ తెలిపారు. ఆసుపత్రి ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాక మంగళవారం డాక్టర్ భవాని రోగులకు ఆరోగ్య విద్య పై అవగాహన కల్పిస్తుండగా, రోగులతో పాటు, వారి భర్త లు,బంధువులు కూడా ఈ అవగాహన కార్యక్రమానికి హాజరు కావడం పట్ల డాక్టర్ భవాని ని కలెక్టర్ అభినందించారు. ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేయించి మొక్కలు నాటేందుకు డాక్టర్ చర్యలు తీసుకుంటుండడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ భవానిని ప్రత్యేకంగా అభినందిస్తూ ఇలాగే విధులు నిర్వహించాలని చెప్పారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కేజీబీవీనీ సందర్శించి కేజీబీవీలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనం, తదితర సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. కాగా టాయిలెట్ సమస్యను, ఇతర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిపై



నివేదిక పంపించాలని ఎంపీడీవో శ్రీనివాస శర్మను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి దరఖాస్తులన్నింటిని ఆగస్ 14 లోగా పరిష్కరించాలని తహసిల్దార్ జి. దేవసింగ్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, ఎం పి ఓ ఝాన్సీ, ఆర్ఐ విజయ, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

దేవరకొండ, జూలై 8(సాక్ష్యం):
దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వ్యవసాయ మార్కెట్ యార్డులో దేవరకొండ నియోజకవర్గంలోని పలు మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 427మంది లబ్ధిదారులకు 1,71,39,000.00 రూపాయల విలువ గల చెక్కులు మరియు ప్రభుత్వ నుంచి మంజూరు అయిన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.సామాజికంగా,ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపశమనం కలిగిస్తోంది అని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైద్య ఖర్చులు భారంగా మారిన వేళ, ఈ సహాయం ఎంతో అవసరమవుతోంది.దేవరకొండ నియోజకవర్గంలో ఏ ఒక్కరూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్యాన్ని కోల్పోకూడదన్నదే నా లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ. సీఎంఆర్ఎఫ్




సహాయం మా కుటుంబానికి పెద్ద ఊరట. వైద్యానికి అవసరమైన నిధులు లేక అవస్థలు పడుతున్న వేళ ప్రభుత్వం ఇచ్చిన ఈ సాయం మరపురాని మేలు అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఎమ్మెల్యే బాలు నాయక్ ఉన్న అనురాగాన్ని, సేవాభావాన్ని మరోసారి ప్రతిబింబించింది అని అన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. అనంతరం పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపు (పత్య తండా) రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 30మందికి నష్టపరిహారం చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదాడ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించిన మల్లయ్య యాదవ్

కోదాడ జులై 8 (సాక్ష్యం )
బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జిగా త్వరలోనే మల్లయ్య యాదవ్ ను పీకేస్తారన్న ఆలోచనతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పట్ల మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కేవలం సానుభూతితో 600 ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి గత ఎన్నికల్లో ప్రజలు 60 వేల ఓట్లతో ఓడించిన ఇంకా సిగ్గు




రాలేదని తమ నాయకుల పట్ల అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. మట్టి కాంట్రాక్టర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తాము పూర్తిగా విసిగిపోయామని మా వద్ద మాజీ ఎంపీపీ, మాజీ ఎమ్మెల్యే డబ్బులు వసూలు చేసి కూడా మట్టి తోలకాలు తోలనివ్వలేదని ప్రస్తుత ప్రభుత్వంలో ఎవ్వరికి కూడా ఎక్కడ ఒక్క రూపాయి ఇవ్వకుండా ప్రజలకు తక్కువ ధరకే మట్టిని అందిస్తున్నామన్నారు. పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తావరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు, కాంపాటి శ్రీను, శ్రీనివాసరెడ్డి, పాలూరి సత్యనారాయణ, గుండెల సూర్యనారాయణ, సుశీల రాజు, కట్టేబోయిన శ్రీను, దేగ శ్రీధర్,రజనీకాంత్, బాగ్దాద్, ధావల్ పాల్గొన్నారు.

## ఉత్తమ్ దంపతులను విమర్శించే స్థాయి కాదు

### ఓర్వలేక చౌకబారు విమర్శలు

### కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు, తూమాటి నాగిరెడ్డి

కోదాడ, జులై 8(సాక్ష్యం ):
కోదాడ అభివృద్ధి కొరకు 2వేల కోట్లు మంజూరు చేయించి రాష్ట్రంలోనే



అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్న ఉత్తమ్ దంపతులపై ఓర్వలేక చౌకబారు విమర్శలు చేయడం మాజీ ఎమ్మెల్యే మల్లయ్య స్థాయి కాదని కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు, తూమాటి నాగిరెడ్డి అన్నారు.కోదాడ అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే చౌకబారు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోదాడను గంజాయి అడ్డాగా మార్చింది ఎవరో అందరికీ తెలుసు అని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే హయాంలో నియోజకవర్గంలో శాండ్, ల్యాండ్, మట్టి మాఫియా చేసిన విషయం అందరికీ తెలుసన్నారు. ఎమ్మెల్యేగా పద్మావతి ఎన్నికైన రోజు నుంచి నియోజకవర్గంలో గంజాయి ఆచూకీ లేకుండా చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు.
పోలీసులు ఎన్నో సందర్భాల్లో గంజాయిని పట్టుకొని కేసులు నమోదు చేయడమే నిదర్శనమన్నారు.
ఎమ్మెల్యేగా పద్మావతి హయంలో నియోజకవర్గం శాంతియుతంగా ఉందన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, మంచి పనులు చూసి ఓర్వలేక మల్లయ్య ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులపై విమర్శలు చేసే స్థాయి మల్లయ్యకు లేదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో మెజార్టీ స్థానాలు ఏకగ్రీవం అవుతాయన్నారు. నరేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు అలీ భాయ్ జన్మదిన వేడుకలు

కోదాడ జులై 8 (సాక్ష్యం )
పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు అలీ భాయ్ జన్మదిన వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామా రావు, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ వైఎస్సార్ జయంతి రోజున అల్లీ పుట్టిన రోజు రావడం అదృష్టం అన్నారు.



వేడుకల్లో మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పార సీతయ్య, శ్రీనివాస్ నాయుడు, బాజాన్, ఖలీల్, వల్లపు నరసింహ, మహ్మద్ షఫీ, అహ్మద్, దాదావలి, జహీర్, సతీష్ పాల్గొన్నారు.

## బసవతారక నగర్ పేదల గుడిసెలను కూల్చడం దుర్మార్గం

### సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

### కార్యక్రమంలో పాల్గొన్న శేర్లింగంపల్లి జోన్ కార్యదర్శి చల్లా శోభన్

శేరిలింగంపల్లి, సాక్ష్యం:
శేర్లింగంపల్లి మండల పరిధిలో బసవతారక నగర్ గుడిసె వాసుల ప్రాంతాన్ని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గుడిసె వాసులతో కలిసి మాట్లాడారు.. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఈ భూమి మాది అని కోర్టులో గెలిచామంటూ పేదల గుడిసెల్ని కూల్చియడం దుర్మార్గమని అన్నారు.గత ఇరవై సంవత్సరాల నుండి ఇక్కడే నివాసం ఉంటున్న పేదలని అర్ధాంతరంగా ఖాళీ చేయించడం అన్యాయం అని అన్నారు. కొంతమంది బ్రోకర్లు డబ్బు ఆశ చూపి పేదల భూములు లాక్కోవాలని చూస్తున్నారని మండిపడ్డారు.పేదలకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని ఎవరు కూడా భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. గుడిసెలు కూల్చిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కలెక్టర్, రెవెన్యూ మంత్రి , ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయంపై మాట్లాడుతానని అన్నారు.పేదలు ఇక్కడ నివాసం ఖాళీ చేయకుండా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా భయపడకుండా గుడిసె ప్రాంతంలోనే నివాసం ఏర్పరుచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పి.యాదయ్య, శేర్లింగంపల్లి జోన్ కార్యదర్శి చల్లా శోభన్,నాయకులు డి.జగదీష్, కె.కృష్ణ , కె.శ్రీనివాస్,వరుణ్,అతిక్ అహ్మద్, కృప,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.






# పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో మేము సైతం..

కుత్బుల్లాపూర్ (సాక్ష్యం): ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి ట్రస్మ( తెలంగాణ రికగ్నైజెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్) రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గత 14 సంవత్సరాలుగా ప్రపంచ పర్యావరణ సమస్య వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర డబ్ల్యూ స్కూల్స్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఏ జోష్ణ రావు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఇప్పటికే మూడు నుంచి ఐదువేల పైచిలుకు పాఠశాలల్లో ప్రతిరోజు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని ప్రకృతి మన ఉపాధ్యాయురాలు, ప్రతిజ్ఞ ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమాన్ని, ప్లాస్టిక్ మూలంగా జరిగా అనర్ధాలు వివిధ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికి దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా 1000 కి పైగా సదస్సులు ఏర్పాటు చేశారు, ఈరోజు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మగ్దుం నగర్ జగద్గిరిగుట్ట హైదరాబాద్ ట్రస్మ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి అధ్యక్షతన , గత 30 సంవత్సరాలుగా తన ఆధ్వర్యంలో నడుస్తున్న చైతన్య విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను సదస్సును ఏర్పాటు చేసి ప్లాస్టిక్ రహిత జీవన విధానాన్ని రోజు వాళ్ళు తింటున్న ఆహార పదార్థాలలో ప్లాస్టిక్ లేకుండా ఏ విధంగా జీవించాలో విద్యార్థిని విద్యార్థులకు స్పష్టంగా వివరించడం జరిగింది. ఈ సందర్భంగా భద్ర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ దైవాన్ని కాపాడడంతో సమానం రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం మీద ఇప్పటికైనా విద్యార్థులు ప్రజలు తెలంగాణ ప్రజలు అందరం ఒకసారి కళ్ళు తెలిసి మనకోసం భవిష్య తరాల మనుగడ కోసం పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం తప్ప మరొక మార్గం లేదన్నారు. ఈ సందర్భంగా జోష్ణ రావు మాట్లాడుతూ ప్రకృతి ముందట మనందరం సమానమే ఎంత టెక్నాలజీ అభివృద్ధి సాధించిన ఈరోజు ప్రపంచంలో అనేక దేశాలు యుద్ధాల మూలంగా అనేకమంది అమాయక ప్రజలు విలువైన జీవితాన్ని కోల్పోతున్నారు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఆలోచనతో మనందరం ఈరోజు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పేరుమీద ప్రకృతికి దూరంగా టెక్నాలజీకి దగ్గరగా జీవిస్తున్నాం దీని మూలంగా పూర్తిగా విద్యార్థి జీవితం ముఖ్యంగా మనిషి తన ఆనందాన్ని తన అస్తిత్వాన్ని మరిచిపోయి జీవిస్తున్నారు. దీని నుంచి మనందరం బయటపడి వారంలో ఒక్కసారైనా ప్రకృతికి దగ్గరగా ప్రకృతితో జీవించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ప్రపంచ పర్యావరణ సంస్థ పనిచేస్తుంది అందుకోసం విద్యార్థులు పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రులు ప్రకృతి ప్రేమికులు అందరూ కూడా ఈ మహా ఉద్యమానికి వారందరి తోడ్పాటున అందించి ప్రపంచ పర్యావరణ సంస్థ పిలుపులో భాగంగా మొక్కలు నాటుతూ కాలుష్యాన్ని తగ్గిస్తూ మనం తిరిగి ప్రకృతితో జీవించి ప్రకృతి పరిరక్షణ మన అందరి జీవితంలో నిజమైన జీవితం నిజమైన ఆనందం నిజమైన ప్రేమ రోగాలు లేని మనిషి జీవితాన్ని జీవించడమే నిజమైన దేశభక్తి దైవభక్తి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా శివరాత్రి యాదగిరి గారు మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రతి పాఠశాల ప్రతి విద్యార్థి ప్రతి ఉపాధ్యాయురాలు ప్రతి వ్యక్తి మన యూనియన్ మా సంస్థ ఆధ్వర్యంలో ఈ మహా సంకల్పానికి భూమి మీద మానవజాతి మనుగడ కోసం జీవవైవిధ్య సంరక్షణ కోసం జరుగుతున్న ఈ మహా పోరాటంలో అందరం భాగస్వామ్యం కావాల్సిందిగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

## మహాధానశీలి గ్రామానికి కర్ణుడి లాంటి మనిషి కన్నుమూత తీరనిలోటు

సాక్ష్యం న్యూస్ జులై 08 దంతాలపల్లి
స్థానిక మండల కేంద్రానికి చెందిన ఒక మహాధానశీలి గ్రామములో కర్ణుడిలా పేరుతెచ్చుకున్న ఎల్లు చిన్న వీరారెడ్డి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించడం గ్రామములో విచారకర సంఘటనగా మిగిలింది. గ్రామ అభివృద్ధిలో తనదైన శైలిలో ప్రభుత్వ పాఠశాలలు నిర్మాణానికి,హరిజనవాడకు ఇంటి స్థలాలు,విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి భూదానంలో ముఖ్య





భూమిక పోషించారు. అలాంటి మహనీయవ్యక్తి మృతి యావత్ గ్రామాన్నే విషాదంలో నింపింది,వారి మరణవార్త తెలుసుకున్న ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ మంగళవారము వారి నివాసానికి వెళ్లి వీరారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ మహనీయుడు గ్రామానికి చేసిన సేవలు సమాజానికి చిరస్థాయిగా ఆదర్శంగా నిలిచిపోతాయని అన్నారు. అదేవిధంగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా నిలుస్తుందని డాక్టర్ రామచంద్రనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు,యువజన నాయకులు, సవన్మయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొని వారి ఆత్మకి శాంతి కలగాలని నివాళులు అర్పించారు.

## వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి అర్పించిన పరమేశ్వర్ రెడ్డి

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 8
ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి తో పాటు నాచారం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్ నాచారం





చౌరస్తా లో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంస్కరణలు పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్ మెంటు,రుణమాఫీ,రైతులకు ఉచిత విద్యుత్తు వంటి పథకాలను అమలు చేశారని గుర్తు చేసుకున్నారు. నేటీ తరం నాయకులకు వైయస్ రాజశేఖర రెడ్డి పాలన రోల్ మోడల్ అని మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం పార్టీ నాయకులు, జి కృష్ణా రెడ్డి, వి ప్రకాష్ రెడ్డి,ఎం రామ్ రెడ్డి, బి. రఘు నాచారం గోల్డ్‌మన్ బద్రయ్య, సేవాదళ్ వెంకటేష్, వి.మహేష్ యాదవ్, నూతలకంటి రాజు, సునీల్ రెడ్డి,కె శ్రీనివాస్ రెడ్డి, శ్రీమత్ గౌడ్, సంతోష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లీలావతి, భారతమ్మ, మమత, జయమ్మ, పూర్ణిమ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేతి కార్ సురేష్ లాల్ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 8:
లాలాపేట్ చౌరస్తా మెయిన్ రోడ్డులో మాజీ సీఎం దివంగత డాక్టర్ వైఎస్ రాజశేకర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీఎం సభ్యుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేతికారు సురేష్ లాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, మల్లేష్ యాదవ్, ఆటో శ్రీనివాస్, కాలేష, శేఖర్ అంకుల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వైయస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు.



# తెదేపా నేతల కనుసన్నల్లో బెల్టుషాపులు నిర్వహణ

**ఊరూరా బెల్ట్ దుకాణం ఏంది చంద్రబాబు**

**ఏ.పి.లో ఇది కదా బెల్టు కుంభకోణం**

**అనధికారికంగా ఊరూరా బెల్ట్ షాపుల వేలం పాటలేంటి**

**ఇదేనా మద్యపాన నిషేధం అంటే చంద్రబాబు**

**మత్తులో జోగుతున్న పల్లెలు..**

**కిరాణా షాపుల్లో విచ్చలవిడిగా అమ్మకాలు**

**పెడదారి పడుతున్న యువత**

**పచ్చని సంసారాలను పాడు చేస్తున్న మద్యం**

**పట్టించుకోని ప్రజాప్రతినిధులు,ఎక్సైజ్ అధికారులు**

**జై స్వరాజ్ పార్టీ ఏపి రాష్ట్ర కన్వీనర్ వారణాసి మురళీకృష్ణ**

సాక్ష్యం బ్యూరో ఇంచార్జ్ : ప్రభుత్వ మద్యం దుకాణాలు పోయి.. ప్రైవేటు వైన్ షాపులు వచ్చేశాయి. కావాల్సిన బ్రాండ్లు కొనుక్కోవచ్చు. తాగొచ్చు. అయితే ఎక్కడో ఉన్న వైన్స్ కు వెళ్లి కొనుక్కునేందుకు ఇబ్బంది పడకుండా అందుబాటులో కూడా మద్యం దొరికే సౌలభ్యం ఎన్డీఏ కూటమి సర్కార్ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ ప్రతి జిల్లాలోని ప్రతీ పల్లెలోనూ,పట్టణాల పరిధిలోని కాలనీల్లోనూ బెల్ట్ దుకాణాలు మూడు పూలు.. ఆరు కాయలు వలె.. యదేచ్చగా అక్రమ మార్గంలో నాటి జగన్ ప్రభుత్వాన్ని తలదన్నేలా.. చంద్రబాబు సర్కార్ ఊరూరా బెల్ట్ షాపుల ఏర్పాటుతోనేడు ఏపీలో ఏడాదికాలంగా కొనసాగుతున్న మద్యం బెల్ట్ కుంభకోణం పై మంగళవారం నాడు విజయవాడలోని జై స్వరాజ్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ " వారణాసి మురళీకృష్ణ " తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మద్యం ప్రియులకు ఇంటి నుంచి బయటకు వచ్చి సమీపంలోని బడ్డీ కొట్టుకు వెళ్తే మందు దొరుకుతుండటంతో మందుబాబులు ఖుషీఖుషీగా ఉంటే.. వారి కుటుంబాలలో మాత్రం ఆర్థిక ప్రగతి లేక నిస్సహాయ స్థితి ఏర్పడుతుందని.. ఇందుకు ప్రధాన కారణం.. 'ఎన్డీఏ కూటమి సర్కార్ ' కు పరిపాలనలో విధి విధానాల అమలులో " చిత్తశుద్ధి " లోపించడమే అంటూ ఆయన ఎద్దేవా చేశారు. అంతేకాకుండాఏపీలో బెల్ట్ షాపుల నిర్వహణ దొంగల ముఠాకు



నిత్యం ఆదాయం అధికంగా ఉంటుండడంతో బెల్ట్ షాపుల నిర్వహణకు పలువురు పోటీపడుతున్నారు. ఇదే అవకాశంగా గ్రామాల్లోని అధికార పార్టీ నాయకులు బెల్ట్‌షాపుల నిర్వహణకు ముందుకొస్తున్నారు. అధికారులు కూడా తూతూ మంత్రంగా దాడులు,కేసులతో సరిపెడుతున్నారు. బెల్ట్ షాపుల నియంత్రణ పై అధికారులు దృష్టి పెట్టడంలేదు. దీంతో ప్రతి గ్రామం,కాలనీల్లో ఎనీటైం మద్యం అందుబాటులో ఉంటుంది. పల్లెలో బెల్టు షాపుల నిర్వహణ కోసం చిన్న గ్రామమైతే రూ.50,000,పెద్ద గ్రామానికి రూ.లక్ష డిపాజిట్ చేసేలా మద్యం లైసెన్సు షాపులు యజమానులు రేటు ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ప్రకాశంజిల్లా ఎర్రగొండపాలెం మండల పరిధిలో బోయలపల్లి,గురిజేపల్లి, అమానిగుడిపాడు,వీరభద్రపురం, మొగుళ్లపల్లి,మురారిపల్లి వంటి గ్రామాలలో బెల్టు షాపుల నిర్వహణకు పోటీ అధికంగా ఉండడంతో గ్రామ వేలంపాట పంచాయితీతో నడుస్తున్నట్లు సమాచారం. మార్కాపురం నియోజకవర్గ పరిధిలో ప్రతి బెల్టుషాపుల నిర్వహణకు దాదాపు రూ.3 లక్షలు ధర నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి గ్రామాలలో ఇంతకుముందే ఈ బెల్టుషాపులు నిర్వహించిన వారికే ప్రస్తుతం కూడా ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. బెల్టు షాపులు ఎక్కడ జోరుగా నడుస్తున్నాయోనని తెలుసుకుని వాటిని తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు మద్యం వ్యాపారులు ప్రయత్నిస్తున్నారు. పల్నాడులో మద్యం దుకాణాల నిర్వాహకులు ప్రతి బాటిల్ పై రూ.50/-అదనంగా వసూలు చేసుకుని బెల్ట్‌షాపులకు నేరుగా ఆటోల ద్వారా మద్యం సరఫరా చేస్తున్నారు. ఇదే తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సృష్టిస్తున్న " బెల్టు కుంభకోణం " పై రానున్న రోజుల్లో రాష్ట్ర మహిళలే వారి 'ఓటు అనే ఆయుధం' తో చంద్రబాబు సర్కార్ కు " చరమగీతం " పాడుతారంటూ ఆయన హితవు పలికారు.

## లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ప్రామాణిక భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలి: దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 8:
దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ అధికారులు, సిబ్బంది అన్ని లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద ప్రామాణిక భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలని రైలు కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించాలని సూచించారు. మంగళవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో భద్రతపై వివరణాత్మక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ పాల్గొన్నారు. సందీప్ మాథుర్ రైలు కార్యకలాపాల భద్రత గురించి నొక్కి చెబుతూ, రైలు కార్యకలాపాలలో కఠినమైన సమన్వయం మరియు రైళ్లను నడుపుతున్నప్పుడు అనుసరించాల్సిన అన్ని భద్రతా జాగ్రత్తలను గురించి నొక్కి చెప్పారు. జోన్‌లోని అన్ని లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని మరియు ఖచ్చితంగా పాటించాల్సిన భద్రతా విధానాలపై సిబ్బందికి కౌన్సిల్ చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. నాన్-ఇంటర్‌లాకింగ్ లెవెల్ క్రాసింగ్ గేట్ల వద్ద (ఎల్. సి లు) ప్రమాదాలకు ఎక్కువగా అవకాశం ఉంటుందని , జోన్‌లోని అలాంటి ఎల్.సిలను గుర్తించి, సురక్షితమైన రైళ్ల నిర్వహణను నిర్ధారించడానికి మరియు రోడ్డు ట్రాఫిక్ భద్రతను నిర్ధారించడానికి తనిఖీలను ముమ్మరం చేయాలని ఆయన పేర్కొన్నారు. లోడింగ్‌ల అంశంపై చర్చిస్తూ, ప్రమాద సంఘటనలకు దారితీసే అవకాశమున్న అసమాన లోడింగ్‌ను నివారించడానికి సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. లోడింగ్ చేసేటప్పుడు లోడింగ్ విధానంకు సంబంధించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని



పునరుద్ఘాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. చిన్నచిన్న సంఘటనలపై చర్చిస్తూ, సంఘటనకు గల కారణాలపై సరైన విశ్లేషణ చేయాలని, రైళ్ల సురక్షితమైన నిర్వహణ కోసం వ్యవస్థను సరిచేయాలని ఆయన పేర్కొన్నారు. జనరల్ మేనేజర్ ఇటీవల పశువులు రన్ ఓవర్ కేసుల గురించి చర్చిస్తూ, జోన్ వ్యాప్తంగా అలాంటి ప్రమాదాలకు చాలా అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి, ట్రాక్‌తో పాటు కంచె పనుల నిర్మాణానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పశువుల బెడదపై ఆర్.పి.ఎఫ్ సిబ్బంది ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కూడా ఆయన అధికారులను ఆదేశించారు. ట్రాక్ దగ్గర మరియు స్టేషన్‌లో పనిచేసేటప్పుడు భద్రతా ప్రమాణాలను పాటించాలని సిబ్బంది మరియు కాంట్రాక్ట్ కార్మికులకు సూచించాలని ఆయన డిఆర్ఎంలను ఆదేశించారు.

జోన్‌వ్యాప్తంగా ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జిలకు (ఎఫ్ఓబి) సంబంధించిన భద్రతా సమస్యలపై కూడా ఆయన చర్చించారు . ఎఫ్ఓబిలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని మరియు ఏవైనా లోపాలు కనిపిస్తే వాటిని వెంటనే సరిచేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి జనరల్ మేనేజర్ అగ్నిమాపక భద్రతా చర్యలు, ట్రాక్ భద్రత, విద్యుత్ మరియు సిగ్నలింగ్ అంశాలు మొదలైన వాటిని సమీక్షించారు. పొగమంచు భద్రతా పరికరాల లభ్యతపై కూడా చర్చించారు. భద్రతా పరికరాలు తగినంత నిల్వ ఉండేలా చూసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# 2047 నాటికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యం

**ఆ దిశగా కూటమి ప్రభుత్వం వ్యూహం**

**వైద్యరంగం బోలపేతం దిశగా చర్యలు**

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**

అమరావతి,జూలై8(సాక్ష్యం): 2047 నాటికి ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధన దిశగా కూటమి ప్రభుత్వం వ్యూహాలు రూపొందించిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఏడాది పాలనలో అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని మంగళవారం నాడిక్కడ అన్నారు. ప్రసవ సమయంలో మాతృ మరణాలు, శిశు మరణాలు, ఆరోగ్య భద్రత విషయాల్లో రాష్ట్రంలో పరిస్థితి మెరుగ్గానే ఉందన్నారు. ప్రసూతి మరణాలను 45 శాతం నుండి 5 శాతానికి, శిశు మరణాలను 24 శాతం




నుండి 2 శాతం కు తగ్గించాలని, గర్భస్థ మహిళల్లో బలహీనులుగా ఉన్నవారిని 34 శాతంనుంచి 4 శాతానికి తగ్గించే లక్ష్యాలను రూపొందించామన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా వైద్య రోగ్య శాఖ పరిధిలో పారదర్శకంగా, వివాదరహితంగా జరిగిన బదిలీలు కూటమి ప్రభుత్వం మొదటి ఏడాదిలో తెచ్చిన మార్పునకు సంకేతమన్నారు. గత ప్రభుత్వ కాలంలో జరిగిన బదిలీలపై పలు అవినీతి, అక్రమాలు, రాజకీయ జోక్యంపై పలు ఆరోపణలు వచ్చాయని, కూటమి ప్రభుత్వం స్పష్టమైన నియమ నిబంధనలతో వాటికి అడ్డుకట్ట వేసిందన్నారు.గత ఐదేళ్ళ ప్రభుత్వ నిర్వాకాలు, నిర్లక్ష్యంతో ప్రజారోగ్య రంగం గాడి తప్పిందని, అస్తవ్యస్తమైన వైద్య రంగాన్ని కూటమి ప్రభుత్వం మొదటి ఏడాది పాలనలో తిరిగి పట్టాలెక్కించిదన్నారు. కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన విషయాల్లో గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వెల్లడించారు. ఆ ఐదేళ్ళ కాలంలో ప్రజారోగ్య రంగంలో జవాబుదారీతనం లేకపోవడం, క్రమ శిక్షణా రాహిత్యం, అవినీతి, రాజకీయ జోక్యం వలన వైద్య వ్యవస్థ దెబ్బతిందని, కూటమి ప్రభుత్వం ఈ పరిస్థితిని చక్కదిద్ది మార్పు తేగలిగిందన్నారు. దానివల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ సేవలు ఎంతో పెరిగాయన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు అవసరమైన మేరకు ప్రజారోగ్యాన్ని ప్రక్షాళించటంలో చేయవల్సినది చాలా ఉ ందని, ఆ మేరకు చర్యలు చేపట్టడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆసుపత్రుల నిర్వహణ అధ్వాన్నంగా ఉండటంతో పాటు సరిగా తమ విధులను కూడా నిర్వర్తించని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గదర్శకత్వంలో సమీక్షలు చేసి వాటిని సరిదిద్దామన్నారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, ప్రజల ఆరోగ్యానికి నడుమ అవినాభావ సంబంధం ఉందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు శ్రమించే వైద్యులను సమాజంలోని అన్ని వర్గాల వారు గౌరవించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ కోరారు. ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరిని కూటమి ప్రభుత్వం సహించదని, అట్టివారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది పనితీరు పట్ల నిఘా పెంచామని, తప్పు చేసేవారిపై చర్యలు ఉంటాయన్నారు.

# నా ఇటంటిపై మూకదాడి దారుణం

**ఇంట్లో ఉండివుంటే చంపేసేవారు**

**మా అమ్మను బెదరించిన దుండగులు**

**నానా బీభత్సంసృష్టించి హంగామా**

**దాడిలో ఇల్లు మొత్తం విధ్వంసం**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్**

నెల్లూరు,జూలై8(సాక్ష్యం): నెల్లూరు జిల్లాలో టీడీపీ మూకలు అరాచకం సృష్టించాయి. మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై సోమవారం రాత్రి దాడిచేసి బీభత్సం సృష్టించారు. ఇంటి మొత్తాన్ని విధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో పచ్చ మూకల దాడిపై ప్రసన్నకుమార్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఇంట్లో ఉంటే తనను కచ్చితంగా హత్య చేసేవారిని అన్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న తన తల్లిని బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. గతరాత్రి నా నివాసం పై జరిగిన దాడి నన్ను హతమార్చడానికే అని అర్థమవుతోంది. నేను ఇంట్లో ఉండి ఉంటే నన్ను ఖచ్చితంగా చంపేసేవారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న నా తల్లిని బెదిరించారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజం. వేమిరెడ్డి దంపతులు ఇలాంటి రాజకీయాలకు పాల్పడతారని అనుకోలేదు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చరిత్ర నెల్లూరు వాసులు అందరికీ తెలిసిన విషయమే. నేను చేసిన ప్రతీ వ్యాఖ్యకి కట్టుబడి ఉ న్నాను. గతంలో ఇలాంటి దాడులు ఎన్నడూ జరగలేదు. రాష్ట్రంలో రెడ్‌బుక్



రాజ్యాంగం నడుస్తోంది. ఈ దాడి విషయంలో పోలీస్ శాఖ న్యాయం చేస్తారన్న నమ్మకం నాకు లేదు. ఇటు- వంటి దాడులపై పవన్ కళ్యాణ్ స్పందించాలి. డిప్యూటీ సీఎం అయిపోయినంత మాత్రాన కుర్చీలో కూర్చుని పోవటం కాదు అంటూ ఘాటు- విమర్శలు చేశారు. మరోవైపు.. నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి తల్లి శ్రీలక్ష్మి మాట్లాడుతూ..'200 మంది అరాచక వ్యక్తులు ఒక్కసారిగా ఇంట్లో ప్రవేశించారు. కంటికి కనపడిన వస్తువులు అన్నింటినీ ధ్వంసం చేశారు. నీ కుమారుడు ఎక్కడ అంటూ నన్ను బెదిరించారు. నాకు ఆరోగ్యం సరిగా లేదు. నిన్న రాత్రి జరిగిన ఘటనతో భయాందోళనకు గురయ్యాను. ఇలాంటి దాడులు ఏనాడు చూడలేదు. నా కుమారుడు ఇంట్లో ఉండి ఉంటే అతన్ని చంపేసేవారు' అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై టీ- డీపీ మూకలు సోమవారం రాత్రి దాడిచేసి బీభత్సం సృష్టించారు. 70-80 మంది సోమవారం రాత్రి 9 గంటల సమయంలో మారణాయుధాలతో నెల్లూరు నగరం సుజాతమ్మ కాలనీలోని ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంట్లోకి చొరబడ్డారు. వారిని ఎవరూ గుర్తుపట్టకుండా సీసీ కెమెరాలను ముందుగా ధ్వంసంచేశారు. ఇంటి ముందు నుంచి కొందరు.. వెనుక వైపు కిచెన్ తలుపులను పగులగొట్టి మరికొందరు లోపలికి ప్రవేశించి విధ్వంసానికి పాల్పడ్డారు. కింద గదితోపాటు- పైభాగంలోని గదిలో వస్తువులన్నింటినీ పగులగొట్టారు. అడ్డుకోబోయిన సిబ్బందిపైనా పచ్చమూకలు దాడిచేశాయి. పోర్టికోలో ఉన్న రెండు కార్లను ధ్వంసం చేశారు. అరగంట పాటు నానా బీభత్సం సృష్టించారు. కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తల్లి శ్రీలక్ష్మమ్మ మూకల దాడితో భీతిల్లిపోయి కుప్పకూలిపోయారు. తమతో పెట్టుకుంటే అంతుచూస్తామని, ఎవరిని వదిలిపెట్టబోమని దుండగులు హెచ్చరించారు. అయితే, పోలీసులు వస్తున్నారని తెలుసుకుని దుండగులు బైక్‌లపై పరారయ్యారు. దాడి సమాచారం అందుకున్న నెల్లూరు నగర డీఎస్పీ పి. సింధుప్రియ హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకున్నారు. దాడి జరిగిన తీరును అక్కడున్న వారిని అడిగి తెలుసుకున్నారు. మరోవైపు.. మంత్రి లోకేశ్ నెల్లూరులో ఉండగానే ఈ ఘటన జరగడం చూస్తే.. దీని వెనుక పెద్దస్థాయిలో కుట్ర జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నెల్లూరులోని సావిత్రినగర్ లో తన ఇంటిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఏఎస్పీకి వైసీపీ నేత మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఆయతో పాటు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ.. 200 మందికి పైగా ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై పెద్ద పెద్ద మారణాయుధాలతో దాడి చేశారు అని ఆరోపించారు. ఆయన్నీ హతమార్చేందుకు ప్రయత్నం చేశారు.. ఇంట్లో ఉన్న ప్రసన్న తల్లి షాక్ కు గురై ఏదైనా అయ్యుంటే ఎవరిది బాధ్యత అన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, పార్లమెంటు- సభ్యులు ప్రభాకర్ రెడ్డి, అనుచరుల పైనా హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నన్ను జైలుకు పంపాలని చూస్తున్నారు.. నేను జైలుకు పోయేదానికి సిద్ధంగా ఉన్నాను.. ప్రభాకర్ రెడ్డిని జాగ్రత్తగా ఉండమని ప్రసన్న చెప్పారు.. మీరు ఏ కేసులు పెట్టిన నేను సిద్ధంగా ఉన్నాను.. క్వార్డ్జ్ పై నేను జైలుకు పోవాల్సి వస్తే మొదట పోయేది వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డే అని అనిల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఇక, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రసన్న కుమార్ రెడ్డిని అంతం చేయాలని పథకంతోనే వచ్చారు.. ప్రసన్న కుమార్ కి ఆ భగవంతుని ఆశీస్సులు ఉన్నాయి.. కాబట్టి బతికే ఉన్నారు.. ప్రసన్న ఇంటిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి.

# బుందేల్‌ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం

**ఎపిలో మామిడి రైతులను ఆదుకోవాలి**

**చిల్లీ, జీడిపప్పు, మామిడి బోర్డులు ఏర్పాటు చేయాలి**

**కేంద్రవ్యవసాయ శాఖమంత్రి చౌహాన్‌తో అచ్చన్నా భేటీ**

న్యూఢిల్లీ,జూలై8(సాక్ష్యం): బుందేల్‌ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం చేయాలని కేంద్రాన్ని



అచ్చెన్నాయుడు కోరారు. గుంటూరులో చిల్లీ బోర్డ్, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డ్, చిత్తూరులో మామిడి బోర్డ్‌ని ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిశారు. ఏపీలో రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించారు. విభజనచట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాల యం ఏర్పాటు చేయాలని సూచించారు. అచ్చెన్నాయుడితో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. తొతాపురి మామిడి ధర తగ్గడంతో రైతులకు నష్టం వాటిల్లు తోందన్నారు. కిలో ధర రూ.8కి పడిపోవడంతో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరల లోటు- చెల్లింపు పథకం కింద మద్దతు ధరగా రూ.12 నిర్ణయించినట్టు- కేంద్ర మంత్రికి వివరించారు. 6.5లక్షల మెట్రిక్ టన్నుల తొతాపురి కొనుగోలు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.260 కోట్లు- ఖర్చు చేస్తుందని, కేంద్ర భాగస్వామ్యం కోరారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో కొనుగోలు పక్రియ ప్రారంభమైందన్నారు. వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంపుపై విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో చర్చించారు. మంత్రి అచ్చెన్నా యుడు వినతులపై సానుకూలంగా కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పందించారు. రాష్ట్రంలో వ్యవసాయరంగా సమగ్రా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు. మామిడి ధర రూ.8లకి పడిపోవడంతో రైతులకి వచ్చిన నష్టనివారణకు మద్దతు ధర అనివార్య మైందని చెప్పారు. వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంపుపై విజ్ఞప్తి చేశారు. బుందేల్ఖండ్ తరహాలో ఏపీకి కేందప్రభుత్వం అదనపు సాయం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు.

# మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే తాటతీస్తాం

**ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న వ్యాఖ్యలు సిగ్గుచేటు**

**సభ్యసమాజం ఛీత్కరించుకునేలా ప్రసన్న తీరు**

**మీడియా సమావేశంలో మండిపడ్డ డిప్యూటి సిఎం పవన్**

**వైకాపా నేతలకు మహిళలంటే గౌరవం లేదన్న లోకేశ్**

అమరావతి,జూలై8(సాక్ష్యం): కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే తాటతీస్తామని వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం ఏపీ సచివాలయంలో మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. మహిళల వ్యక్తిత్వాన్ని అవహేళన చేస్తూ కించపరిచే వ్యాఖ్యలు చేయడం వైసీపీ నేతలకి ఒక అలవాటుగా మారిపోయిందని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసన్న



మాటలకి సభ్యసమాజం సిగ్గుపడుతోందని పవన్ కల్యాణ్ అన్నారు. వ్యక్తిగత జీవితాలని లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేయడం, మహిళలని కించపరచడాన్ని ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని చెప్పారు. ప్రసన్న వ్యాఖ్యలు అందరికీ బాధ కలిగించాయని అన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించినా, అసభ్య వ్యాఖ్యలు చేసినా చట్టప్రకారం కఠినంగా చర్యలు ఉ ంటాయని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అధికారంలో ఉ న్నప్పుడూ వైసీపీ నేతలు నోటి దురుసుతో అసభ్యంగా వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. నిండు శాసనసభలో కూడా అదేవిధంగా మాట్లాడటంతో వైసీపీ నేతలకి ప్రజలు సరైన రీతిలో తీర్పు చెప్పారని గుర్తుచేశారు. అయినప్పటికీ నోటి దురుసు ఇంకా వదల్లేకపోతున్నారని ధ్వజమెత్తారు. మన సమాజం మరోసారి ఆ పార్టీకి తగిన విధంగా సమాధానం చెబుతుందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు.వైసీపీ నాయకులకు మహిళలంటే ఇంత ద్వేషభావమా అని ఏపీ విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ ప్రశ్నించారు. పెద్ద పెద్ద చదువులు చదివితే సరిపోదని.. మంచి నడవడిక కూడా ఉండాలని సూచించారు. మహిళలపై అభ్యంతరకర మాటలు మాట్లాడటానికి వైసీపీ నేతలకు కనీస ఇంగితజ్ఞానం కూడా లేదని మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ ప్రసన్న కుమార్ రెడ్డి బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం నేరం, దారుణమని హెచ్చరించారు. తల్లి, చెల్లిని తరిమేసిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడవారిపై అవాకులు, చెవాకులు పేలినా ఊరుకునేందుకు ఇది జగన్ జంగిల్ రాజ్ కాదని వార్నింగ్ ఇచ్చారు. మహిళలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం తమదని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు.

## ప్రసన్న కుమార్ అభ్యంతరకర వ్యాఖ్యలు

- నీచాతినీచంగా తనపై విమర్శలు
- సోదరి వరుస అని కూడా చూడకుండా తిట్లు
- ఎస్పీకి ఫిర్యాదు చేసిన కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

నెల్లూరు,జూలై8(సాక్ష్యం): కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రసన్న కుమార్ రెడ్డిపై ప్రశాంతి రెడ్డి నెల్లూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. ప్రసన్నకుమార్ రెడ్డి తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఈ ఫిర్యాదులో ప్రశాంతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రసన్న కుమార్ రెడ్డి తనపై వ్యక్తిగతంగా అసభ్యకర పదజాలంతో ధూషణలు చేశారని ఫైర్ అయ్యారు. తాను ఏఎస్పీకి ప్రసన్న కుమార్ రెడ్డిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానని.. పోలీసులు చట్టపరంగా ఆయనపై చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని కోరారు. జగన్ పార్టీ నీచసంస్కృతికి తెరదీసిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మండిపడ్డారు. తనపై ప్రసన్న కుమార్ రెడ్డి దుర్మార్గమైన వ్యాఖ్యలు చేశారని ఫైర్ అయ్యారు. మహిళలందరినీ వైసీపీ నేతలు దారుణంగా కించపరుస్తున్నారని ధ్వజమెత్తారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక వైసీపీ నేతలు తప్పుడు మార్గాన్ని ఎన్నుకున్నారని విమర్శించారు. భర్త చనిపోయిన తాను, అత్తవారింట్లో అందరి అనుమతితో ఎంపీ వేమిరెడ్డిని వివాహం చేసుకున్నానని తెలిపారు. ఎన్నికల సమయం నుంచి తన మానసిక స్థయిర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రసన్న కుమార్ రెడ్డి, వైసీపీ నేతలు నీచపు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్త చేశారు. అప్పటి నుంచి కోవూరు మహిళాలోకం తన వెంట అండగా నిలిచిందని ఉద్ఘాటించారు. చెల్లెలు వరుసయ్యే తనపై ప్రసన్న కుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకి చెల్లెళ్లని గౌరవించే సంస్కారం లేదని దుయ్యబట్టారు. మహిళలని కించపరుస్తూ, వారి మానసిక స్థయిరాన్ని దెబ్బతీసేందుకు జగన్ పార్టీ కుట్రలు చేస్తోందని ఫైర్ అయ్యారు. మహిళలపై వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే, జగన్ ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. టీడీపీ పార్టీ మహిళలకి అన్నిరంగాల్లో 33శాతం రిజర్వేషన్లు ఇస్తోందని స్పష్టం చేశారు. మహిళలు ఎదగకూడదనే పగతోనే వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి నారా లోకేశ్ నెల్లూరు పర్యటన సక్సెస్ కావడంతో వైసీపీ నేతలు తట్టుకోలేకపోయారని... ఆ వెంటనే ప్రసన్న కుమార్ రెడ్డి తనపై దుర్మార్గమైన వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హైవేలపై నిత్యకృత్యంగా ప్రమాదాలు

**అతి వేగమే కారణమంటున్న అధికారులు**

విజయవాడ,జూలై8(సాక్ష్యం): ఈ మధ్యరోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. నాలుగు వరసల రోడ్లపైనా ప్రమాదాలు తప్పడం లేదు. అతివేగంతో పాటు, మలుపులు, సరైన సూచికలు లేకపోవడం, రోడ్ల మరమ్మత్తుల చేపట్టక పోవడంకూడా కారణంగా చెప్పుకోవాలి. ఎపిలోని పలు రోడ్లు మృత్యు మార్గాలుగా మారుతున్నాయి. తిరుపతి. ప్రకాశం, విజయనగరం, నెల్లూరు ఇలా ప్రతిచోటా ప్రమాదాలు నిత్యకృత్య మయ్యాయి. వీటితో పాటు కర్నూలు హైవే మృత్యుమార్గమైంది. తరచూ హైవే ప్రమాదాలు జిల్లాలో మామూలయ్యాయి. తరచూ ఎక్కడో ఒక చోట ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయి. ఘటన జరిగినప్పుడు తప్ప మళ్లీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శ ఉంది. ప్రమాదాలు జరిగినప్పుడు తప్ప మిగతా సమయాల్లో అధికారులు పట్టించుకోవడం లేదు. హైవేపై వేగం నియంత్రణ నిబంధనలు పాటించక పోవడమే దీనికి కారణం. దీంతో భద్రత లేమి స్పష్టంగా కనిపిస్తోంది. అంతులేని వేగంతో వాహనాలు దూసుకెళ్లి రోడ్డు పైన నెత్తురు చిందుతున్నాయి. రహదారి నిబంధనలేవీ అమలు కావడం లేదు. ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. వెల్దుర్తి, డోన్, ప్యాపిలి ప్రాంతాల్లోని హైవేలో ఉన్న రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లుగా మారిపోయాయి. జిల్లాలో 85 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్-44 ఉంది. కర్నూలు నుంచి వెల్దుర్తి, డోన్, ప్యాపిలి మీదుగా పోదొడ్డి వరకు జిల్లా హైవే రహదారి ఉంది. ఈ ప్రాంతాల్లోని రహదారుల కూడళ్ల మలుపులు డేంజర్ జోన్లయ్యాయి. డోన్ పరిధిలో ఆరు హైవే కూడళ్లు ప్రమాదాల నిలయాలయ్యాయి. హైవేపై అతివేగంగా వాహనాలు దూసుకొస్తున్నాయి. నిబంధనల ప్రకారం హైవేపై వాహనాల వేగం 80 కిలోమీటర్లు మించరాదు. అయితే ఈ నిబంధనను వాహనాల డ్రైవర్లు అసలు పాటించడం లేదన్న విమర్శలున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, వాహనాలు మితిమీరిన వేగంతో వస్తున్నాయి. హైవేపై వేగనియంత్రణ చేయాల్సిన ఎంవీఐ అధికారులు, హైవే అధికారులు మొద్దునిద్ర వీడటం లేదన్న విమర్శలున్నాయి. హైవేపై వాహనాల వేగాన్ని నియంత్రించడంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. దీంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవలసివస్తోంది. హైవే అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లేదన్న విమర్శలున్నాయి. హైవేపై పాటించాల్సిన నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. హైవే మలుపుల వద్ద ప్రమాద సూచికబోర్డులు అసలు కనిపించడం లేదు. మలుపుల వద్ద వేగనియంత్రణ బోర్డులు అడ్రస్ లేవు. వీటికి తోడు హైవే జంక్షన్‌ల వద్ద స్పీడ్ బ్రేకర్లు కూడా లేకపోవడంతో.. వాహనాలు వేగంగా దూసుకొస్తున్నాయి. అదే విధంగా హైవే జంక్షన్‌ల వద్ద తప్పనిసరిగా లైటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. రాత్రిళ్లు హైవే జంక్షన్‌ల వద్ద లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

## గరివిడి వెటర్నరీ కాలేజీకి శాశ్వత సభ్యత్వం

**మంత్రి అచ్చన్నాయడుకు కేంద్రమంత్రి హామీ**

న్యూఢిల్లీ,జూలై8(సాక్ష్యం): విజయనగరం జిల్లా గరివిడిలోని వెటర్నరీ కాలేజ్‌పై కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆ కాలేజ్‌కి శాశ్వత సభ్యత్వం కొనసాగించేందుకు మోదీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ కాలేజ్‌లో చివరి సంవత్సరం చదివే విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సదుపాయం కూడా కల్పించాలని ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. విద్యార్థులను మరో కాలేజ్‌కి తరలించి వెసులుబాటు- కల్పించేందుకు కేంద్రమంత్రి లలన్ సింగ్ అంగీకరించారు. గత



జగన్ ప్రభుత్వ నిర్వాకంతో గరివిడి కాలేజ్‌కి అనుమతులని కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గరివిడిలోని వెటర్నరీ కాలేజ్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ కాలేజ్‌పై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఏపీ వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఢిల్లీలో కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి లలన్ సింగ్‌తో ఇరువురు నేతలు ప్రత్యేకంగా భేటీ- అయ్యారు. గరివిడి కాలేజీకి ఉన్న ప్రాధాన్యతను కేంద్రమంత్రికి వివరించారు. 2018లో గరివిడి వెటర్నరీ కాలేజ్‌ని అప్పటి టీ-డీపీ ప్రభుత్వం ప్రారంభించింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఈ కాలేజ్ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గత ఐదేళు ్లగా ఈ కాలేజ్ ఎలాంటి పనులకి నోచుకోకపోవడంతో కేంద్ర అధికారులు తనిఖీలు నిర్వహించలేదు. 2023లో జరిగిన తనిఖీల్లో ఈ కాలేజ్‌లో నిబంధనలకు అనుగుణంగా పురోభివృద్ధి లేకపోవడంతో కేందప్రభుత్వం అనుమతులని రద్దు చేసింది. వచ్చే నాలుగైదు నెలల్లో ఈ కాలేజ్‌లో నిబంధనలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి లలన్ సింగ్‌కి రామ్మోహన్, అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఇరువురు నేతల హామీతో ఈ కాలేజ్‌కి అనుమతుల పునరుద్ధరణ చేస్తామని కేంద్ర మంత్రి లలన్ సింగ్ స్పష్టం చేశారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి



**దేవరకొండ: జూలై 8 (సాక్ష్యం)** డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి, పేదల సంక్షేమం, మహిళా సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ చేపట్టిన కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. రైతులకు ఉచిత విద్యుత్ కావచ్చు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదలకు ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యం,108 సేవలు, రూ.2 కే కిలో బియ్యం, రైతుల పొలాలను తడిపేందుకు జలయజ్ఞం వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు వైఎస్ఆర్ గారు అని పేర్కొన్నారు. హాఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అపర భగీరథుడు వైఎస్ఆర్

– మాజీ సర్పంచ్ ఎర్నేని ఆధ్వర్యం ఘనంగా వైఎస్ ఆర్ జయంతి

**కోదాడ జులై 8 (సాక్ష్యం)** నాలుగు తరాలు గుర్తుండి పోయే నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట్ రత్నం బాబు అన్నారు. మంగళ వారం మాజీ సీఎం స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పట్టణం లోని వైఎస్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు రెండు రూపాయల కు కిలో బియ్యం,108, ఆరోగ్య శ్రీ,ఫీజ్ రీ అంబరెస్ మెంట్, వృద్ధాప్య, వితంతు వికలాంగుల పింఛన్ లు, ఉచిత విద్యుత్ అమలు చేసి ప్రజల గుండె ల్లో సంక్షేమ పథకాల ఆరాధ్య దైవం గా నిలిచారని వైఎస్ సేవలను స్మరించారు. నాయకులు రావెళ్ల కృష్ణా రావు, చామర్తి బ్రహ్మం నెమ్మది ప్రకాష్, దేవ మణి మైలారి శెట్టి భాస్కర్,గంధం పాండు పాల్గొన్నారు



## సంతోషంగా ఉండాలంటే
## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

– మున్సిపల్ కమిషనర్ జి వెంకటరాంరెడ్డి




**చౌటుప్పల్ జూలై 08 (సాక్ష్యం )** సంతోషంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో అనారోగ్యాలు దరికి చేరవని మున్సిపల్ కమిషనర్ జి. వెంకటరాంరెడ్డి అన్నారు.చౌటుప్పల్ పురపాలక సంఘం100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని పలు వార్డులలో మున్సిపల్ కమిషనర్ వెంకటరాంరెడ్డి వాటిలోని ప్రజలకు తగిన సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రజలు హోమ్ కంపోస్టింగ్, చెత్తను తలగబెట్టవద్దని , ప్లాస్టిక్ ను వాడకూడదని వార్డు ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం ప్రజలతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్, హనుమాన్ ప్రసాద్, మెప్మా టిఎంసి కవిత , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్లు, ఆర్ పి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**కోదాడ జులై 8 (సాక్ష్యం)** మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల విద్యార్థులకు స్కాలర్షిప్ లు ప్రవేశ పెట్టిన మరియు ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి తెచ్చిన గొప్ప వ్యక్తి వైయస్సార్ అని అన్నారు. చిన్న వయసులో విమాన ప్రమాదంలో మరణించడం బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈవో ఎస్ఎస్ రావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు,తాళ్లపాక బ్రహ్మం, పందిరి వెంకట్ రెడ్డి, నల్రా నవీన్ రెడ్డి, పనస నాగేశ్వరరావు, దాసరాజు వీరయ్య, సబ్బు వెంకటేశ్వర్లు, ఎస్.కె మదార్, రనబోతు సైదిరెడ్డి, రాంపంగు సైదులు, దేశిని శ్రీను, నల్రా సుధాకర్, నూకమల్ల బాబు, చనగాని సైదులు, తాళ్లపాక సైదులు, కుంభం సైదులు , నరసయ్య, రణబోతు శేఖర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ సహకారంతో
## సిఎంఆర్ఎఫ్ సహాయనిధి చెక్కుల పంపిని

– దాట్ల, వాల్య తండా, బీరిశెట్టిగూడెం గ్రామాలలో చెక్కుల పంపిణీ కార్యక్రమము





**సాక్ష్యం న్యూస్ జులై 08 దంతాలపల్లి ప్రతినిధి** స్థానిక మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో సిఎంఆర్ఎఫ్ సహాయనిధి చెక్కుల పంపిని కార్యక్రమము చేపట్టినారు. కార్యక్రమాన్ని దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారము మండలంలోని దాట్ల గ్రామంలో కొమ్ము ఉమ 47,500 రూపాయలు,గౌడిశాల కొమురయ్య 52,500 రూపాయలు,జంపాల భవాని 34,000 రూపాయలు,డోనికేని కిరణ్ 25,000 రూపాయలు. అదేవిధంగా వాల్య తండా లో బానోత్ శ్రీలత 31,000 రూపాయలు,గూగులోత్ వైష్ణవి 21,000 రూపాయలు,బర్మవత్ లక్ష్మీ 14,000 రూపాయలు. అదేవిధంగా బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన విజయ 47,500 రూపాయలు, సురారాపు కొమురయ్యా 23,500 రూపాయల సీఎంఆర్ఎఫ్ సహాయనిది నుండి వచ్చిన చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్,జిల్లా నాయకులు కొమ్మినేనీ రవీందర్,లింగారెడ్డి,కొమ్మినేని సతీష్,నియోజవర్గ యూత్ ఉపధ్యక్షులు హరికృష్ణ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపెటసురేష్ గౌడ్ మండల నాయకులు మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న,పోన్నేటి బాలాజీ,తండ రాములు, వెలిశాల శంకర్,నవీన్ రెడ్డి,కోమటి మురళి,గ్రామ పార్టీ అధ్యక్షులు గుండాల అయిలయ్య,బిచ్చు నాయక్, పడిదం లింగమూర్తి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులు



**వలిగొండ యాదాద్రి జిల్లా సాక్ష్యం 8** మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76 జయంతి సందర్భంగా వలిగొండ కాంగ్రెస్ పార్టీ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సత్తిరెడ్డి మాట్లాడుతూ పేదవాడి గుండె చప్పుడు తెలిసిన ప్రజనాయకుడు మరువాలన్న మరువలేని అపరభగీరథుడు అని అతను సేవలు కొనియాడారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కనకల కృష్ణయ్య ,బత్తిని సహదేవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ,పాలకూర వెంకటేశం ,బత్తిని లింగయ్య, కాసుల వెంకన్న గౌడ్ ,మైసొల్ల ప్రవీణ్ ,బత్తిని వరుణ్ కుమార్ గౌడ్, చిరుముల సత్తిరెడ్డి ,పులిపలుపుల రాములు, ఉల్లిపె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి
## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**చౌటుప్పల్ జూలై 08 (సాక్ష్యం)** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రాజు స్మార్క భవనంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.నివాళులు అర్పించిన వారిలో రాజీవ్ స్మారక ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్, రాజీవ్ స్మారక ఆర్గనైజర్ నల్ల నరసింహ, ఓ బి సి మున్సిపల్ అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్, ఐ ఎన్ టి యు సి బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జంగయ్య, చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా, ఐ ఎన్ టి యుసి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్, ప్రభాకర్, బుచ్చి రాములు, ఆవుల అంజిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు పనులను
## ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



**అల్వాల్ సర్కిల్ జులై 08 (సాక్ష్యం న్యూస్)** వెంకటాపురం డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో 12 లక్షల రూపాయలు, శుభాష్ నగర్ లో 13 లక్షల రూపాయలతో చేపట్టిన సిసి రోడ్డు, పనులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోసిన్, జమందర్, రజాక్, రిపీట్,తాజ్,సితార్, ఆసిఫ్, లింగం,రాజు, రాము, విజయ్ శేఖర్, బాలి, గోపాల్, సురేష్, మురళి గౌడ్,శామ్ గౌడ్,ఓం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకరణలో
## శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి అలంకరణ



**సికింద్రాబాద్, సాక్ష్యం జులై 8....**నాచారం పాత గ్రామంలోని శ్రీ నాగదేవతా రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆషాడ మంగళవారం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. శాఖంబరి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. మహిళలు సామూహికంగా ఎల్లమ్మ తల్లికి భవనం సహకార సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. సందర్భంగా ఈ. వి.వెంకటేష్ చారి, సువర్ణ, రమేష్ చారి, జోష్ణ దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సంతోష్ గౌడ్, సురేష్, రాజేందర్, లక్ష్మీ, సునీల్ రెడ్డి, నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**బోయిన్పల్లి జూలై 8 (సాక్ష్యం న్యూస్)** బోయిన్పల్లి లో మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న నేరేడ్ మెట్ డివిజన్ కు చెందిన లబ్ధిదారులు ఎం.డి ఖలీల్ ఎల్ ఓ సి 2,50,000, నవ్య ఎల్ ఓ సి 1,10,000 మంజూరైన ఎల్ పత్రాలను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జెఎసి వెంకన్న, జీకే హనుమంతరావు, మధుసూదన్ రెడ్డి, చిందం శ్రీనివాస్, జనార్దన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో ప్రజావాణి కార్యక్రమంలో
## పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**కంటోన్మెంట్ జూలై 08 (సాక్ష్యం న్యూస్)** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టిపిసిసి ఆధ్వర్యంలో గాంధీ భవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్. గాంధీభవన్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి వారి సమస్యలను కూలంకషంగా విని అప్పటికప్పుడు సంబందిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖలకు అక్కడికక్కడే ఎండార్స్మెంట్ చేసి పంపించడం జరిగింది.

## బిజెపి నాయకులకు పదోన్నతులు




**ఆర్మూర్ సాక్షి న్యూస్ జూలై 8:** భారతీయ జనతా యువమోర్చా ( బీజేవైఎం ) ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు కలిగోట ప్రశాంత్ ను మున్నూరు కాపు సంఘం తెలంగాణ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా,భారతీయ జనతా గిరిజన మోర్చా ( బీజేజీఎం ) ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు కిలోత్ పీర్ సింగును"జాతీయ బంజారా సేవా సంఘం" ఆర్మూర్ మండల ప్రధాన కార్యదర్శిగా నియామకం చేయడాన్ని హర్షిస్తూ బీజేపీ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగాశు భాకాంక్షలుతెలుపుతూవీరు వారి వారి సామాజిక వర్గ సంఘాల్లో సంఘ అభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని బిజెపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్, బిజెపి ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షులు దోండి ప్రకాష్, పులి యుగంధర్, మిరియాల్ కర్ కిరణ్, ఉదయ్ గౌడ్, భవాని పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని ఆర్డిఓకు వినతి



**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూలై 8:** ఆర్మూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో స్నేహ వికలాంగుల వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మంగళవారం ఆర్డీవో రాజ గౌడ్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. అలాగే ప్రతి వికలాంగులకు ఇంద్రమ్మ ఇల్లు, ప్రతి వికలాంగులకు ప్రతి నెల అంత్యోదయ కార్డు ద్వారా 35 కిలోల బియ్యాన్ని అందజేయాలన్నారు. ప్రతి వికలాంగుడు అన్ని రంగాల్లో ముందుండాలని వికలాంగులను ఉద్దేశించి ఆయన కోరారు. ప్రభుత్వం వికలాంగులకు కేటాయించిన పథకాలను అందేలా చూడాలని ఆయన వినతిపత్రంలో కోరారు.

## గిరిజనుల ఆరాధ్యదైవం సీత్ల భవాని వేడుకలు

– గిరిజన సామాజిక విద్యావేత్త.. జాటోత్ సాయి కృష్ణ



**సాక్ష్యం న్యూస్ జూలై 08 తొర్రూర్ ప్రతినిధి** గిరిజనుల ఆరాధ్య దైవమైన సీత్ల భవాని అమ్మవారి వేడుకలు మంగళవారము ఘనంగా జరిగాయి.ఈ వేడుకలలో గిరిజన మహిళలు ప్రతి ఏటా ఆషాడ మాసంలో జరుపుకునే సీత్ల భవాని మాతకు నైవేద్యంగా పాయసం, ఎండుమిర్చి, ఉల్లిగడ్డ, గుగ్గిలం సమర్పించి అమ్మవారిని పాడిపంటలు, పశుసంపదలను సుభిక్షంగా చూడాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమములో సామాజిక విద్యా వేత్త జాటోత్ సాయి కృష్ణ సీత్ల మాతను దర్శనం చేసుకుని గిరిజన సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు స్వామి భోజ్య,జగన్, సాయి కృష్ణ,సుమన్ యాకు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డుపల్లి సోమయ్య పార్థివ దేహానికి గణ నివాళులు

– ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు..డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్



**సాక్ష్యం న్యూస్ జులై 08 దంతాలపల్లి ప్రతినిధి** దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామానికి చెందిన కీ.శే. బొడ్డుపల్లి సోమయ్య పార్థివ దేహానికి మంగళవారం ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ బొడ్డుపల్లి సోమయ్య గ్రామ అభివృద్ధికి,సామాజిక సంక్షేమానికి నిరంతరంగా పాటుపడిన వ్యక్తి అని ఆయన సాధారణ ప్రజల హక్కుల కోసం నిరంతరంగా పోరాడిన ప్రజాసేవకుడని ఆయన మృతి గ్రామానికి తీరనిలోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా, మహిళలకు వడ్డీ లేని రుణాలు, తదితర ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వం

- దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజల కోసం సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క
- పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడం కోసం ఇందిరమ్మ పథకం అమలు చేస్తున్నాం
- భూ సమస్యలు పరిష్కారానికి నూతన రెవెన్యూ చట్టం అమలు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి









**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 8 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా సోమ్లాతండ,గ్రామపంచాయతీ కేసముద్రం మున్సిపాలిటి పరిధిలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య,వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ట్రై కార్ చైర్మన్ బెల్లాయ నాయక్, తదితరులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, మహబూబాబాద్ పరిధిలో (07) పనులకు గాను అంచనా వ్యాయం 71.43 కోట్ల తో రహదారులు, పురపాలక పట్టణ అభివృద్ధి, ట్రైబల్ వెల్ఫేర్, నూతన సబ్ స్టేషన్ నిర్మాణం, శంకుస్థాపనలు,కేసముద్రం పరిధిలో (36) పనులకు గాను అంచనా వ్యాయం 223,35 కోట్లతో కేసముద్రం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ భవన నిర్మాణం, అంగన్వాడీ కేంద్రం, రహదారులు, భవనాల శాఖ, పట్టణంలో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం కోసం 12 కోట్ల రూపాయలు మంజూరు, తెలంగాణ ట్రాన్స్మిషన్ నూతన సబ్స్టేషన్ నిర్మాణం, సీసీ రోడ్లు కల్వర్టులు అంతర్గత అభివృద్ధి పనులు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, నూతన గిడ్డంగుల నిర్మాణం, దేవాదాయ శాఖ ఆలయాల అభివృద్ధి పనులు, తదితర శంకుస్థాపనలు చేశారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ, జిల్లాలోని స్వయం సహాయక 11263, గ్రూపులకు 2129. లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేశారు, మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిలిమల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూదేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ యావత్తు ప్రపంచం ఇందిరమ్మ రాజ్యం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, రైతు భరోసా, రుణమాఫీ, వడ్డీలేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ పథకం అమలు నిధుల పెంపు, ప్రభుత్వ పాఠశాలలో కాస్మోటోకి చార్జీల పెంపు, నూతన డైట్ మెనూ అమలు, త్రాగునీరు, సాగునీరు, తదితర అనేక పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని, భూ సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వంలో ధరణి ద్వారా అనేక ఇబ్బందులు పడ్డారని ప్రస్తుత ప్రభుత్వం నూతన భూభారతి రెవెన్యూ చట్టం అమలు చేసి ప్రతి ఒక్కరి భూ సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తుందని అన్నారు, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు, జిల్లాలోని నారాయణపురం, సీతానగరం, పంతులు తండా లలో ఉన్న భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు,రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన విస్తృతంగా సాగుతుందని 9 రోజుల్లోనే 9000 కోట్ల రైతు భరోసా అందించి రైతు సంక్షేమానికి పెద్ద పీఠ వేషమన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో కేవలం 15 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేస్తే మా ప్రభుత్వం 17 నెలల్లో 21 వేల కోట్ల రూపాయలను రుణమాఫీ చేసి చూపించామన్నారు. ఇక మహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో అహర్నిశలు పనిచేస్తున్న ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ బలరాం నాయక్ ముఖ్యమంత్రి సలహాదారులు ఈ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన ఏర్పడటానికి ముఖ్య భూమిక పోషించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెన్నంటి వుండిన నేత వేం నరేందర్ రెడ్డి సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతున్నారన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇవ్వని విధంగా 200 కోట్ల రూపాయల నిధులతో రోడ్లన్నీ మంజూరు జరిగాయన్నినేడు వ్యవసాయ ఉత్పత్తులకు అవసరం ఉన్న గిడ్డంగులను సుమారు 10 కోట్ల రూపాయలతో నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.నేడు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క100 కోట్ల రూపాయలతో కేసముద్రం మండల కేంద్రంలో 133 కెవి సబ్ స్టేషన్ 3 33 కెవి సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేసు న్నామన్నారు. పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ముందుగా గిరిజనుల సీతలా భవాని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో అత్యంత వైభవంగా నిధుల వరద పనుల జాతర జరుగుతుందని కొనియాడారు. 20 ఏళ్ల తర్వాత ఈ రాష్ట్రంలో పుట్టిన అభివృద్ధి చేసుకునే అవకాశం దక్కిందని వేం నరేందర్ రెడ్డి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహబూబాబాద్ నియోజకవర్గంలో అన్ని విధాలు అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అంటేనే పేదల ప్రగతి ప్రజల ప్రగతి అని సంక్షేమం అభివృద్ధి పేదలకు అన్ని రంగాల అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. నాడు ఇందిరమ్మ పేదల కడుపు తట్టి అందరికీ సంక్షేమ పథకాల ముఖ్య ఉద్దేశంతో పనులు చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ మార్గంలో నడుస్తూ ప్రతి పేదవాడు కడుపునిండా సన్న బియ్యంతో తింటున్నారంటే దానికి కారణం మన ముఖ్యమంత్రని అన్నారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చి ప్రతి ఒక్కరికి ఇంటి అవకాశం కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. గతంలో ఎస్సీ ఎస్టీ బీసీ వాడల్లో కరెంటు బిల్లులు కట్టకుంటే కరెంటు కట్ చేసే వారని వారంతా చీకటిలో మగ్గిపోయారని మన ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాగానే ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్లు ఫ్రీ కరెంటు ఇస్తున్నారని గుర్తు చేశారు వరి వేస్తే ఉరి అన్న గత ప్రభుత్వం నేడు ప్రజా పనుల ముఖ్యమంత్రి వరి రైతులకు 500 రూపాయలు కొనుగోలు చేశారన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం అదేవిధంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుంచి భారీ స్థాయిలో నిధులు ఇవ్వడం జరిగిందని అన్నారు. మహిళలు ఆర్థిక సాధికారత లభించాలంటే మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉండాలని ఇప్పటికే 25 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని ఇంకా ఈ నెలలో మిగిలిన నిధులను మంచిది చేయడమే కాకుండా వడ్డీ లేని అందించడానికి లింకేజీలను అందిస్తామని అన్నారు. కేసముద్రం మండలంలో ఇందిరా శక్తి భవనం మూడు కోట్ల రూపాయలతో నిర్మించుకుంటామని అన్నారు. రాష్ట్ర అటవీ, దేవాదాయ,శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల గుండె చప్పుడు అని ప్రతి పేద వాని కడుపు నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో పేదలకు సన్న బియ్యం అందిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నామని రాష్ట్ర దేవాదాయ మంత్రి కొండ సురేఖ అన్నారు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, సభను ఉద్దేశించి మాట్లాడారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఖమ్మం పోలీస్ కమిషనర్, కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీ గర్ల్స్ స్కూల్, కాలేజీలో వైద్య శిబిరం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 8 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీ గర్ల్స్ స్కూల్ మరియు కాలేజీ లో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి సిబ్బంది తో కలిసి తనిఖీ చేసారు. హాస్టల్ పరిసరాలు, హాస్టల్ గదులు,వంట శాల, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ పరిశీలించారు.స్కూల్ ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ హాస్టల్ పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, దోమలు, ఈగ లు దరిచేరకుండ జాగ్రత్త లు తీసుకోవాలని,వంట చేసే వర్కర్స్ పరిశుభ్రత పాటించాలని,పిల్లల ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటె వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయ్యాలన్నారు. ఈ కార్యక్రమం లో పల్లె దవాఖాన డాక్టర్ స్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్,సూపర్వైజర్ సుదర్శన్, లక్ష్మి కుమారి, ఏ ఎన్ ఎం ఎస్, సరళ, శ్రీదేవి, ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ స్పీకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పిన జిల్లా నాయకులు గంధసిరి అంబరీష

- సకాలంలో రైతులకు చేయూత - ప్రజాహిత సంక్షేమాలతో ప్రజలు ఖుష్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై8 (సాక్ష్యం న్యూస్)** డిప్యూటీ స్పీకర్ ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ మరిపెడ ఆర్ %&మ గెస్ట్ హౌస్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజాహిత సంక్షేమాలు అమలు చేస్తూ ప్రజాపాలన కొనసాగిస్తుందని, నాడు నేడు ఎప్పటికీ కాంగ్రెస్ రైతుల పక్షపాతి అని రైతు హితం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రు నాయక్ అన్నారు. సాగుకు యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోసా. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ప్రజాహిత సంక్షేమాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు ఆసరాగా నిలుస్తోందన్నారు. మండలంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రత్యక్షంగా ఉచిత కరెంట్, ఉచిత బస్సు, రూ. 500 సిలిండర్, వసతిగృహాల్లో విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచి వారికి ఆపన్న హస్తం అందిస్తోందన్నారు. 21లక్షల మంది రైతుల రుణ మాఫీ చేసింది, సన్నాలకు బోనస్, భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం, అర్హులైన రైతులకు ఎకరాకు రూ.6వేల రైతు భరోసా ఇలా ప్రజలకు, నిజమైన లబ్ధిదారులకు అందించిందన్నారు. తాజాగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు మొదటి విడతగా 4000వేల మందికి ఇందిరమ్మ ఇళ్లు అందించి ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్ని విధాల బలపరచాలని కోరారు. మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి నూకల అభినవ్ రెడ్డి , మాజీ సర్పంచ్ పానుగోతు రామ్ లాల్, మరిపెడ మండల నాయకులు, మరిపెడ పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉద్యోగ సమయంలో సెల్ ఫోన్ వాడరాదు

బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 8 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానంచర్ల జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మరిపెడ మండల విద్యాశాఖాధికారి అనితాదేవి కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ప్రభుత్వ ఉపాధ్యాయులు వారి విధుల సమయంలో సెల్ ఫోన్ వాడరాదు అని బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్ కోరారు. విద్యను బోధించే సమయంలో ఉపాధ్యాయులు ఫోన్ వాడడం వల్ల విద్యార్థులకు అభ్యసన నష్టం జరుగుతుందని ప్రవీణ్ నాయక్ అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు వారి విధుల సమయంలో సెల్ ఫోన్ వాడరాదు అని బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్ కోరారు. విద్యను బోధించే సమయంలో ఉపాధ్యాయులు ఫోన్ వాడడం వల్ల విద్యార్థులకు అభ్యసన నష్టం జరుగుతుందని ప్రవీణ్ నాయక్ అన్నారు. మండల విద్యాశాఖాధికారి అనిత దేవి ప్రతి పాఠశాలలకు ఈ విధమైన ఆదేశాలు ఇవ్వమని కోరడం జరిగింది.

1),ఎఫ్ ఆర్ ఎస్ యాప్

2,) ఎం డి ఎం యాప్

3,) బేస్ లైన్ టెస్ట్ ఎంట్రీ

4,) టెస్ట్ బుక్స్ అండ్ స్కూల్ యూనిఫామ్

5), డిజిటల్ క్లాస్. 6,)జూమ్ మీటింగ్ వంటి వాటికి తప్ప మిగిలిన సమయంలో ఫోన్ వాడరాదని ఎంఈఓ తెలిపారు. కాబట్టి ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా బోధనకే సమయం కేటాయించాలి తప్ప పర్సనల్ గా వినియోగించకూడదు అని ప్రవీణ్ నాయక్ కోరడం జరిగింది.ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి అని ప్రవీణ్ నాయక్ కోరారు.

## జూలై 9న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు డిఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

- డాక్టర్ వివేక్ జాతీయ కన్వీనర్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 8 (సాక్ష్యం న్యూస్)** జులై 9న అఖిల భారత కార్మిక,రైతు సంఘాలు చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డిఎస్ఎఫ్ఐ), అఖిలభారత కమిటీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుంది. దేశవ్యాప్తంగా సుమారు 15 కోట్ల కార్మికులు వివిధ రంగాలకు చెందినవారు ఈ సమ్మెలో పాల్గొనసున్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిఎస్ఎఫ్ఐ కోరుతుంది. లేబర్ కోడ్ ల అమలుతో దేశంలో కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశం, ఐక్యంగా సమస్యలపై కొట్లాడే అవకాశం, సమిష్టి నిర్ణయాలు తీసుకునే అవకాశం భవిష్యత్తులో కోల్పోయే ప్రమాదం ఉంది. దేశంలో కేంద్రం తీసుకొస్తున్న విధానాలతో కార్పోరేట్లకు మేలు జరుగుతోంది, బడా బాబులకు పన్ను మినహాయింపులు ఇస్తూ కార్మికుల శ్రమ దోపిడి చేస్తున్నారు. కనీస వేతనం కుటుంబానికి బతకడానికి రూ.26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచన చేసింది , కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సిఫార్సులు ఎక్కడ అమలు చేయలేదు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీసం సంవత్సరానికి ఒకసారి కార్మిక నాయకులతో చర్చించి వారి జీతభత్యాలు ఇతర సమస్యలు పరిష్కరించాలి, కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంఘాల నాయకులతో చర్చించిన దాఖలాలు లేవు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదు, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలి, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయరాదు, విశాఖ స్టీల్ ప్లాంట్ రెండు ముక్కలుగా విడదీసి అమ్మాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. 44 చట్టాలు ఉన్న కార్మిక హక్కులు వాటిని నాలుగు కోడ్ లు గా విభజించి అను కార్మికులకు ఉద్యోగులకు ఎటువంటి రక్షణ లేకుండా చేస్తున్నది. మన రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలు చేయాలని క్యాబినెట్లో తీర్మానం జరిగింది. ఇది చాలా దుర్మార్గమైన చర్య, స్వతంత్ర పోరాటం నుండి సాధించుకున్న కార్మిక హక్కులు అమలు చేయకపోగా వాటిని రద్దు చేస్తున్నారు. అందువలన ఉద్యోగులు,కార్మికులు, రైతులు, కౌలు రైతులు, దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల ఉద్యోగులు అందరూ సమ్మెలో పాల్గొనాలని కోరుతున్నాము, ఈ సమ్మెకు డిఎస్ఎఫ్ఐ సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తుంది.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**బీబీనగర్, జులై 8 (సాక్ష్యం న్యూస్)** బీబీనగర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన జేరిపోతుల పెంటమ్మ అనారోగ్య కారణంగా ఇటీవల మరణించడం జరిగింది. మృతి పట్ల సానుభూతి తెలియజేస్తూ మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు బింగి శ్రీనివాస్, బింగి నరసింహ, తోట్ల మనోజ్, మైలారం గోపాల్, బింగి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కోహ్లీ కోసమే ప్రాణాలు గాల్లో కలిశాయా?

## కర్ణాటక రాష్ట్రం క్రికెట్ సంఘంపై ఒత్తిడి తెచ్చారు


### సీఐడీ దర్యాప్తులో షాకింగ్ నిజాలు

జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం దగ్గర ఆర్సీబీ విజయోత్సవంలో జరిగిన తొక్కిసలాట కేసును సీఐడీ పోలీసులు దర్యాప్తు చేశారు. సీఐడీ దర్యాప్తులో చాలా విషయాలు తెలిశాయి. సీఐడీ నివేదికలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కోసమే తొందరపడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమే ఈ ఘటనకు ప్రధాన కారణమని సీఐడీ దర్యాప్తులో తేలింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు గెలిచిన మరుసటి రోజే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆర్సీబీ సీఈవో రాజేష్ మీనన్, ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సోసాలే కర్ణాటక రాష్ట్రం క్రికెట్ సంఘంపై ఒత్తిడి తెచ్చారు. ఆ ఇద్దరు వ్యక్తుల వల్లే తొందరపడి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని సీఐడీ దర్యాప్తు తెలిసినట్లు సమాచారం. ఆర్సీబీ విజయోత్సవ కార్యక్రమం ఆలస్యం చేస్తే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రాడని.. అందుకే జూన్ 4వ తేదీన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని విరాట్ కోహ్లీకి సన్నిహితుడైన నిఖిల్ సోసాలే కర్ణాటక రాష్ట్ర క్రికెట్ కమిటీపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. ఆర్సీబీ వేడుకను వాయిదా వేయాలని కర్ణాటక పోలీస్ డిపార్ట్మెంట్, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ కమిటీ సూచించాయి. కానీ కార్యక్రమాన్ని వాయిదా వేస్తే విరాట్ కోహ్లీ రాలేదని.. బ్రిటన్‌కు వెళ్లాలని నిఖిల్ సోసాలే ఒత్తిడి చేసినట్లు తెలిసింది. ఆర్సీబీ వేడుకకు వచ్చేవారికి స్టేడియంలోకి ఫ్రీ టికెట్లు ప్రకటించడం, టికెట్ల గందరగోళం గురించి సీఐడీ దర్యాప్తులో వెల్లడైంది. సీఐడీ బృందం సమాచారాన్ని సేకరించి నివేదికను సిద్ధం చేస్తోంది. ఈ వేడుక కోసం ఉచిత టికెట్లను ప్రకటించడంతో అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారని సీఐడీ దర్యాప్తులో బయటపడింది. ఈ కార్యక్రమానికి కల్పించిన భద్రతా ఏర్పాట్లు సరిపోలేదని తెలిసింది. సరైన ప్రణాళిక లేకుండానే భద్రతను ఏర్పాటు చేసినట్లు సీఐడీ సమాచారాన్ని సేకరించింది. బెంగళూరు తొక్కిసలాట జరిగిన సమయంలో చిన్నస్వామి స్టేడియం గేట్ల వద్ద పోలీసులు ఎవరూ లేరు. ఆ విజయోత్సవ సమయంలో పోలీసుల సరైన రోల్ కాల్ కూడా నిర్వహించలేదని తేలింది. పోలీస్ శాఖ దృష్టి విధాన సౌధలో జరిగిన మరో కార్యక్రమంపై ఎక్కువగా ఉండడంతో చిన్నస్వామి స్టేడియం వద్ద జరగబోయే ఈ భారీ కార్యక్రమంపై సరైన శ్రద్ధ పెట్టలేదు. ఈ విషయాలన్నింటిని సీఐడీ తన దర్యాప్తు నివేదికలో పొందుపరుస్తున్నట్లు సమాచారం. త్వరలోనే సీఐడీ ఈ నివేదికను సమర్పించి తొక్కిసలాటకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# మూడో టెస్ట్‌పై సర్వత్రా ఉత్కంఠ!

## లార్డ్స్‌లో జూలై 10న ప్రారంభం.. లార్డ్స్ పిచ్ పేసర్లకు అనుకూలం భారీ స్కోర్లు కష్టమేనంటున్న నిపుణులు?

భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు బ్యాట్స్‌మెన్‌లే హవా కొనసాగించారు. రెండు మ్యాచ్‌ల్లోనూ పరుగుల వరద పారించారు. చాలా మంది ఆటగాళ్లు సెంచరీలు, హాఫ్ సెంచరీలు చేశారు. రెండు మ్యాచ్‌లు అయ్యాక సిరీస్ 1-1తో సమంగా ఉంది. ఇప్పుడు మూడో టెస్ట్ మ్యాచ్ లార్డ్స్ మైదానంలో ఆడాలి. మొదటి రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లో భారీగా పరుగులు నమోదయ్యాయి. మరి మూడో మ్యాచ్‌కు ముందు లార్డ్స్ పిచ్ ఎలా ఉండబోతుందో వివరంగా ఈ కథనంలో తెలుసుకుందాం. మొదటి టెస్ట్ లీడ్స్ మైదానంలో జరిగింది. ఇందులో భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. దీనికి బదులుగా ఇంగ్లాండ్ 465 పరుగులు చేసింది. భారత్ రెండో ఇన్నింగ్స్ 364 పరుగులకే ముగిసింది. ఇంగ్లాండ్ 373 పరుగులు చేసి 5 వికెట్లతో మ్యాచ్ గెలిచింది. ఈ విధంగా మొదటి మ్యాచ్‌లో మొత్తం 1,673 పరుగులు నమోదయ్యాయి. రెండో మ్యాచ్‌లో టీమిండియా మొదటి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేసింది. దీనికి బదులుగా ఇంగ్లాండ్ 407



పరుగులు చేసింది. టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను 427 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. 608 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ ఇంగ్లాండ్ 271 పరుగులకే ఆలౌట్ అయింది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో మొత్తం 1,673 పరుగులు, రెండో మ్యాచ్‌లోని నాలుగు ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 1,692 పరుగులు నమోదయ్యాయి. ఇలా ఇప్పటివరకు రెండు మ్యాచ్‌ల్లో కలిపి మొత్తం 3,365 పరుగులు వచ్చాయి. ఈ రెండు మ్యాచ్‌ల్లో ఇప్పటివరకు మొత్తం 11 సెంచరీలు నమోదయ్యాయి. మూడో టెస్ట్ కోసం లార్డ్స్ పిచ్‌పై మంచి మోతాదులో గడ్డి కనిపిస్తోంది. లార్డ్స్ మైదానం పిచ్‌పై గడ్డి ఉండడం వల్ల ఫాస్ట్ బౌలర్లకు మంచి స్వింగ్ లభిస్తుంది. పిచ్‌పై గడ్డి ఉండటం వల్ల అసాధారణమైన బౌన్స్ కూడా కనిపించవచ్చు. దీనివల్ల మ్యాచ్ ప్రారంభంలో బ్యాటింగ్ చేయడం చాలా కష్టంగా ఉంటుంది. అయితే, పిచ్ పాతబడుతున్న కొద్దీ బ్యాటింగ్ చేయడం ఈజీ అవుతుంది. ఇక్కడ మొదటి ఇన్నింగ్స్‌లో సగటు స్కోరు 310 పరుగులు. లార్డ్స్ చరిత్రలో ఇప్పటివరకు 344 పరుగుల కంటే ఎక్కువ లక్ష్యాన్ని ఏ జట్టు కూడా ఛేదించలేదు . అంటే, ఈ పిచ్ బౌలర్లకు ముఖ్యంగా పేసర్లకు కొంత అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. అయినా, బ్యాట్స్‌మెన్‌లు నిలబడితే భారీ స్కోర్లు చేసే అవకాశం లేకపోలేదు.

## లార్డ్స్‌లో శుభమన్ గిల్ చరిత్ర సృష్టిస్తారా ?

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే మూడో టెస్ట్ మ్యాచ్ జూలై 10న మొదలవుతుంది. ఈ మ్యాచ్ క్రికెట్ మక్కాగా పిలుచుకునే లార్డ్స్ మైదానంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ గెలిచిన జట్టు సిరీస్‌లో పైచేయి సాధిస్తుంది కాబట్టి, రెండు జట్లకు ఈ మ్యాచ్ చాలా ముఖ్యం. మొదటి టెస్ట్‌లో ఇంగ్లాండ్ 5 వికెట్లతో గెలిచింది. కానీ రెండో టెస్ట్‌లో టీమిండియా ఇంగ్లాండ్‌ను 336 పరుగుల భారీ తేడాతో ఓడించి కొత్త రికార్డు సృష్టించింది. ఇప్పుడు రెండు జట్లు మూడో మ్యాచ్ కోసం రెడీ అవుతున్నాయి. లార్డ్స్‌లో మ్యాచ్ జరుగుతుంది కాబట్టి తామే గెలుస్తామని ఇంగ్లాండ్ టీమ్ నమ్మకంతో ఉంది. ఎందుకంటే, ఈ మైదానంలో టీమిండియా ఇప్పటివరకు కేవలం మూడు సార్లు మాత్రమే గెలిచింది. 1932 నుంచి లార్డ్స్‌లో టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతున్నా ఇప్పటివరకు మూడు విజయాలే వచ్చాయి. లార్డ్స్ మైదానంలో టీమిండియా ఇప్పటివరకు 19 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 3 మ్యాచ్‌లలో గెలిచింది, 4 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. మిగిలిన 12 మ్యాచ్‌లలో భారత జట్టు ఓడిపోయింది. ఈ గణాంకాలను చూస్తే లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ గెలవడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు అనిపిస్తుంది. అయితే లార్డ్స్ మైదానంలో ఆడిన చివరి మూడు టెస్ట్ మ్యాచ్‌లలో టీమిండియా 2 మ్యాచ్‌లలో గెలిచింది. కాబట్టి ఈసారి కూడా భారత జట్టు నుంచి మంచి ప్రదర్శనను ఆశించవచ్చు. ముఖ్యంగా 2021లో లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ జట్టును 151 పరుగుల తేడాతో ఓడించి టీమిండియా చరిత్ర సృష్టించింది. 2021లో జరిగిన ఆ మ్యాచ్‌లో టీమిండియా తరపున కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ అద్భుతంగా ఆడారు. రాహుల్ 134 పరుగులు చేయగా, మహ్మద్ సిరాజ్ 8 వికెట్లు తీసి ఆ గొప్ప విజయాన్ని అందించారు. ఇప్పుడు రాహుల్, సిరాజ్ ఇద్దరూ మంచి ఫామ్‌లో ఉన్నారు. ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో రాహుల్ సెంచరీ చేసి మెరిస్తే, మహ్మద్ సిరాజ్ ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 7 వికెట్లు పడగొట్టాడు. కాబట్టి వీరిద్దరి నుంచి లార్డ్స్ మైదానంలో మంచి ఆటను ఆశించవచ్చు. దీని ద్వారా మరోసారి క్రికెట్ కాశీలో మన టీమిండియా విజయ పతాకాన్ని ఎగురవేస్తుందని ఆశిస్తున్నారు.

1986: కపిల్ దేవ్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లాండ్ జట్టును 5 వికెట్ల తేడాతో ఓడించి లార్డ్స్ మైదానంలో మొదటి విజయాన్ని నమోదు చేసింది. లి 2014: మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్సీలో భారత జట్టు ఇంగ్లాండ్‌ను 95 పరుగుల తేడాతో ఓడించింది. లి 2021: విరాట్ కోహ్లీ నాయకత్వంలోని టీమిండియా అద్భుతమైన ఆటతీరుతో ఇంగ్లాండ్ జట్టును 151 పరుగుల తేడాతో ఘోరంగా ఓడించింది. ఇప్పుడు శుభమన్ గిల్ నాయకత్వంలో యువ భారత జట్టు లార్డ్స్ మైదానంలో ఆడేందుకు సిద్ధంగా ఉంది. దీని ద్వారా క్రికెట్ మక్కాలో భారత జట్టుకు నాలుగో విజయాన్ని అందిస్తారా అనేది వేచి చూడాలి.



## వింబుల్డన్‌లో మెరిసిన కోహ్లీ, అనుష్క

క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్న విరాట్ కోహ్లీ, బాలీవుడ్ స్టార్ అనుష్క శర్మ దంపతులు ఇప్పుడు టెన్నిస్ అభిమానులను కూడా ఆకట్టుకుంటున్నారు. ఇటీవల లండన్‌లోని వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో ప్రపంచ నంబర్ 1 టెన్నిస్ ప్లేయర్ నోవాక్ జొకోవిచ్ ఆడిన మ్యాచ్‌ను వీక్షించడానికి వారు హాజరయ్యారు. జొకోవిచ్‌కి మద్దతుగా రాయల్ బాక్స్‌లో కూర్చున్న విరుష్క దంపతుల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వింబుల్డన్ 2025లో భాగంగా జరిగిన రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో నోవాక్ జొకోవిచ్ ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డి మినార్‌తో తలపడ్డాడు. ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. జొకోవిచ్ మొదటి సెట్‌ను 1-6తో కోల్పోయినప్పటికీ, ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుని తదుపరి మూడు సెట్లను 6-4, 6-4, 6-4తో గెలిచి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. ఈ అద్భుతమైన విజయాన్ని విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ ఎంతో ఉత్సాహంగా వీక్షించారు. విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ వారి స్టైలిష్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కోహ్లీ టాన్ బ్రౌన్ బ్లేజర్, తెల్ల షర్ట్, నమూనా గ్రే టైతో డ్యాపర్‌గా కనిపించాడు. అనుష్క శర్మ తెల్లటి బ్లేజర్‌తో, సింపుల్ మేకప్‌తో ఎలిగెంట్‌గా మెరిసింది. వారిద్దరూ వింబుల్డన్ వాతావరణానికి తగ్గట్టుగా సాంప్రదాయ దుస్తులలో వచ్చి అందరి ప్రశంసలు పొందారు. జొకోవిచ్ విజయం పట్ల విరాట్ కోహ్లీ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ కూడా పెట్టాడు. “ఎంత అద్భుతమైన మ్యాచ్. గ్లాడియేటర్‌కు ఎప్పటిలాగే ఇది సులభమైన పని” అని జొకోవిచ్‌ను ఉద్దేశించి రాశాడు.



ఈ వ్యాఖ్యలు జొకోవిచ్‌తో కోహ్లీకి ఉన్న స్నేహబంధాన్ని, అతని ఆట పట్ల ఉన్న అభిమానాన్ని తెలియజేస్తున్నాయి. కాగా, విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ వింబుల్డన్‌కు రావడం ఇదే మొదటిసారి కాదు. పదేళ్ల క్రితం 2015లో కూడా ఈ జంట ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను వీక్షించారు. అప్పటి, ఇప్పటి ఫోటోలను పోలుస్తూ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, తన కుటుంబంతో ఎక్కువ సమయం గడపడానికి లండన్‌లో ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వింబుల్డన్ పర్యటన కూడా అందులో భాగమే. క్రికెట్, బాలీవుడ్ రంగాలకు చెందిన ఈ ప్రముఖ జంట వింబుల్డన్‌లో సందడి చేయడంతో, టెన్నిస్ ప్రపంచంలో కూడా వీరు హాట్ టాపిక్‌గా మారారు.



## అభిమాన క్రికెటర్ కోసం త్యాగం

వియాన్ ముల్డర్.. ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో ఎక్కువగా వినిపిస్తున్న పేరు. దక్షిణాఫ్రికా తాత్కలిక కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ముల్డర్.. జింబాబ్వేపై అద్భుత ఇన్నింగ్స్ (367 నాటౌట్)తో ఆకట్టుకున్నాడు. మరో 34 పరుగులు చేస్తే.. టెస్టుల్లో బ్రియాన్ లారా (400) అత్యధిక పరుగుల రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉన్నా వద్దనుకున్నాడు. లారా మీద గౌరవంతో రికార్డుకు చేరువగా వచ్చినా ఆగిపోయాడు. క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 626 వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. బ్రియాన్ లారా అంటే తనకు ఎంతో ఇష్టమని.. ఆయనపై ఉన్న గౌరవం తనకు డిక్లేర్ చేయాలని అనిపించిందని వియాన్ ముల్డర్ ఇన్నింగ్స్ అనంతరం చెప్పాడు. “బ్రియాన్ లారా ఒక లెజెండ్. అతను ఇంగ్లాండ్‌పై 400 పరుగులు చేశారు. ఈ రికార్డు లారా వంటి గొప్ప బ్యాటర్‌పైనే ఉండాలి. ఆయనే నాకు స్ఫూర్తి. ఆ స్థాయి ఉన్న వ్యక్తి రికార్డును నిలబెట్టుకోవడానికి అర్హులు. నాకు మరో అవకాశం వచ్చినా ఆ రికార్డును దాటే ప్రయత్నం చేయను” అంటూ ముల్డర్ చెప్పుకొచ్చాడు. దక్షిణాఫ్రికా తరుపున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా ముల్డర్ నిలవగా.. ఓవరాల్‌గా ఐదో స్థానంలో నిలిచాడు. ముల్డర్ నిర్ణయంత దక్షిణాఫ్రికా కోచ్ శుక్రీ కాన్రాడ్‌తో కూడా ఏకీభవించారు. “బ్రియాన్ లారా వంటి లెజెండ్ రికార్డును ఉంచనివ్వండని ముల్డర్ నాతో కూడా అన్నాడు. నా విధి ఎలా ఉంటుందో నాకు ఎప్పటికీ తెలియదని.. కానీ బ్రియాన్ లారా రికార్డు అంటే అలాగే ఉండాలని ముల్డర్ అన్నాడు.” అని శుక్రీ కాన్రాడ్ తెలిపారు. ఈ ఇన్నింగ్స్‌లో 334 బంతులు ఎదుర్కొన్న ముల్డర్.. 49 ఫోర్లు, నాలుగు సిక్సర్ల సాయంతో 367 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. సరికొత్త రికార్డు సృష్టించే అవకాశం ఉన్నా.. తనకు స్ఫూర్తిగా నిలిచిన ప్లేయర్‌పై అభిమానంతో ఆగిపోయిన ముల్డర్‌పై నెట్టింట ప్రశంసల వర్షం కురుస్తోంది. అతడిని కలియుగంలో ఏకలవ్యుడు అంటూ పొగుడుతున్నారు. ఇక ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 236 పరుగుల ఇన్నింగ్స్ తేడాతో విజయం సాధించింది. సఫారీ టీమ్ తొలి ఇన్నింగ్స్‌లో 626 పరుగుల చేయగా.. జింబాబ్వే మొదటి ఇన్నింగ్స్‌లో 170 పరుగులకే కుప్పకూలింది. అనంతరం ఫాలో ఆన్ ఆడిన జింబాబ్వే.. రెండో ఇన్నింగ్స్‌లో 220 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో సౌతాఫ్రికా వరుసగా రెండో టెస్ట్ మ్యాచ్‌లోనూ గెలుపొంది.. సిరీస్‌ను 2–0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది.

## ఓటమిపై స్టోక్స్ కుంటిసాకులు

ఇండియాతో జరిగిన రెండో టెస్టులో 336 పరుగుల భారీ తేడాతో ఇంగ్లాండ్ ఓడిపోయిన సంగతి తెలిసిందే. దీంతో బర్మింగ్ హామ్ వేదికపై తన ఫస్ట్ ఎవర్ విక్టరీని టీమిండియా నమోదు చేసింది. అయితే మ్యాచ్ ముగిశాక ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఓటమిపై తన అక్కసును వెల్లగక్కాడు. బర్మింగ్ హామ్ పిచ్ ఉపఖండపు పిచ్ ను పోలి ఉందని, అందుకే తాము ఓడిపోయామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. ఉపఖండపు పిచ్ లపై రెగ్యులర్ గా టీమిండియా ప్లేయర్లు ఆడతారని, తమకు అంతగా అలవాటు లేకపోవడంతో తేలిపోయామని పేర్కొన్నాడు. నిజానికి తొలి టెస్టులో అనూహ్య విజయంతో రెండో టెస్టులో విజయగర్వంతో ఇంగ్లాండ్ బరిలోకి దిగింది. అయితే చక్కని ప్రణాళికతో బరిలోకి దిగిన భారత్ అద్భుత విజయం సాధించింది. తాజాగా ఇలా పిచ్ పై నిందలు వేసి, తమ తప్పు లేదని స్టోక్స్ చెప్పడంపై భారత ఫ్యాన్స్ మండి పడుతున్నారు. ఇండియాలో ఓడిపోయినా, ఇంగ్లాండ్ లో ఓడిపోయినా ఉపఖండపు పిచ్ ల వల్లే ఓడామని ఎలా చెబుతున్నారని విమర్శించారు. నిజానికి బ్యాటింగ్ వైఫల్యంతోనే ఈ టెస్టులో ఇంగ్లాండ్ ఓడిపోయింది. కొంతమంది ఆటగాళ్లపై అతిగా ఆధారపడటం, పరిస్థితులకు సంబంధం లేకుండా బజ్ బాల్ తరహా ఆటతీరుతో చతికిల పడింది. తొలి టెస్టులో అరడజనుకు పైగా క్యాచ్ లు జారవిడవడంతోనే ఇంగ్లాండ్ గెలిచింది. క్యాచ్ లు సరిగ్గా పట్టినట్లయితే ఆ మ్యాచ్ లోనూ ఓడిపోయేదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక వ్యూహం ప్రకారమే బ్యాటింగ్ పిచ్ లు తయారు చేసి, ఇప్పుడు బొక్క బోర్లా పడటంతో ఆ పిచ్ లను విమర్శించడం సరికాదని హితవు పలుకుతున్నారు. నిజానికి ఎడ్జ్ బాస్టన్ పిచ్ బ్యాటింగ్ కు అనుకూలంగా చేసి, బౌండరీలైన్ ను కూడా 60 మీటర్లకు కుదించారు. భారత్ బలమైన బౌలింగ్ లైనప్ ను చూసి, ఇంగ్లాండ్ ఈ ఏర్పాట్లు చేసుకుంది. అయితే తమకు బలమైన బ్యాటింగ్ విఫలం కావడంతోనే ఇంగ్లాండ్ పరాజయం పాలైంది. ముఖ్యంగా ఓపెనర్లపై అధికంగా ఆధారపడటం ఆ జట్టు కొంపముంచుతోంది. అలాగే స్టోక్స్ కూడా ఫామ్ లో లేక పోవడం మైనస్ పాయింట్ గా మారింది. అలాగే కీలక బౌలర్లు మార్క్ వుడ్, అట్కిన్సన్ గాయాలతో దూరం కావడం, జోఫ్రా ఆర్చర్ అందుబాటులో ఉన్నా తొలి టెస్టు విజయగర్వంతో తనను వాడుకోకపోవడం ఆ జట్టు ఓటమికి కారణాలుగా చెప్పవచ్చు. ఇక ఉపఖండపు పిచ్ లపై స్పిన్నర్లు పండుగ చేసుకుంటారు. రెండు ఇన్నింగ్స్ లలో కలిపి భారత స్పిన్నర్లకు రెండు వికెట్లు మాత్రమే వచ్చాయి. మరోవైపు ఇంగ్లాండ్ స్పిన్నర్లే ఎక్కువ వికెట్లు తీయడం విశేషం. ఏదేమైనా ఆడలేక మద్దెల ఓడెను అన్నట్లు తమ బ్యాటింగ్ వైఫల్యంపై దృష్టి పెట్టకుండా, నిందను పిచ్ పైకి నెట్టడంపై పలువురు విమర్శిస్తున్నారు. ఇక ఈనెల 10 నుంచి లార్డ్స్ మైదానంలో మూడో టెస్టు ప్రారంభమవుతుండటంతో ఆ వేదికలో ఎలాంటి పిచ్ ను రూపొందిస్తారోనని పలువురు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## విజయవాడలో ఏర్పాటు చేసిన 'కన్నప్ప' ప్రత్యేక ప్రదర్శనను అఘోరాలు , సాధువులు, నాగ సాధువులతో పాటుగా వీక్షించిన డా. ఎం. మోహన్ బాబు

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'కి మంచి రెస్పాన్స్ వస్తోన్న సంగతి తెలిసిందే. జూన్ 27న విడుదలైన ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి ఆదరణ దక్కింది. డివోషనల్ బ్లాక్ బస్టర్‌గా ఈ చిత్రం ఇప్పటికీ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు విజయవాడలో ప్రఖ్యాత గజల్ గాయకుడు, సేవ్ టెంపుల్స్ భారత్ సంస్థ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ కన్నప్ప చిత్రాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ స్పెషల్ షోని డా.ఎం. మోహన్ బాబుతో పాటుగా నాగ సాధువులు, అఘోరాలు వీక్షించారు. అనంతరం..

డా. ఎం. మోహన్ బాబు మాట్లాడుతూ .. ''కన్నప్ప' సినిమాను గొప్పగా ఆదరిస్తున్నారు. ప్రతీ చోటా కన్నప్పకి మంచి స్పందన వస్తోంది. విష్ణు నటనను అందరూ కొనియాడుతున్నారు. ఇక ఈ రోజు ఇలా విజయవాడలో సోదరుడు గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో షోను నిర్వహించారు. నాగ సాధువులు, సాధువులు, యోగినిలు, అఘోరాలతో కలిసి మరోసారి సినిమాను వీక్షించడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ .. ''కన్నప్ప'ను వెండితెరపైకి మళ్లీ తీసుకు రావడం ఓ గొప్ప నిర్ణయం. చిత్రం అద్భుతంగా ఉంది. విష్ణు నటన కన్నుల విందుగా అనిపించింది. కన్నప్ప జీవితాన్ని మరోసారి ఇంత అద్భుతంగా తీసిన నిర్మాత మోహన్ బాబు గారికి ధన్యవాదాలు. సినిమా ఆద్యంతం రోమాంచితంగా ఉంది. సంపూర్ణమైన భక్తి రస చిత్రంగా తీసిన చిత్రం అందరినీ ఆకట్టుకుంటోంది. అక్షయ్ కుమార్ గారు, ప్రభాస్ గారు, మోహన్ బాబు గారు, మోహన్ లాల్ గారు, శరత్ కుమార్, విష్ణు నటన అందరినీ కదిలించింది. ఈ రోజు నాగ సాధువులు, సాధువులు, మాతాజీలు, యోగినీలు ఎంతో మంది సినిమాను చూసి ఆనందిస్తున్నారు' అని అన్నారు.

## శివుడు, విష్ణువుల అవతారం ఈ 'వీరమల్లు'

### 'హరి హర వీరమల్లు' అసలు కథ ఇదేనా...!

### ట్రైలర్ తో 'హరి హర వీరమల్లు' రైట్స్ కి పెరిగిన డిమాండ్

పవన్ కళ్యాణ్ నూతన చిత్రం 'హరి హర వీరమల్లు' తెలంగాణకు చెందిన ఓ వీరుడి కథ ఆధారంగా రూపొందించబడిందని వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వార్తల్లో వాస్తవం లేదు. ఈ చిత్రం నిజ జీవితంలోని ఏ ఒక్క నాయకుడి కథ ఆధారంగానూ తెరకెక్కలేదు. సనాతన ధర్మాన్ని పరిరక్షించే ఓ వీరుడి ప్రయాణాన్ని తెలిపే కల్పిత కథగా ఇది తెరకెక్కింది.

జ్యోతి కృష్ణ దర్శకత్వ బాధ్యతలు చేపట్టిన తర్వాత 'హరి హర వీరమల్లు' కథ పూర్తిగా మారిపోయింది. దర్శకుడు కథలోని స్ఫూర్తిని, సారాన్ని అలాగే ఉంచుతూ.. సరికొత్త కథగా దీనిని మలిచారు.

పురాణాల ప్రకారం, అయ్యప్ప స్వామిని శివుడు–మోహినిల కుమారుడిగా, శైవం మరియు వైష్ణవం మధ్య వారధిగా ఎలా వర్ణిస్తారో.. అలాగే 'హరి హర వీరమల్లు'ను శివుడు మరియు విష్ణువుల అవతారంగా చూడబోతున్నాం.

సరిగ్గా గమనిస్తే, హరి(విష్ణు) హర(శివుడు) అనే టైటిల్ ఈ చిత్ర సారాంశాన్ని తెలియజేస్తుంది. శివుడు, విష్ణువుల అవతారం 'వీరమల్లు' అని తెలిపేలా ఈ చిత్రంలో పలు అంశాలను



గమనించవచ్చు. విష్ణువు వాహనం గరుడ పక్షిని సూచించే డేగను ఈ చిత్రంలో ఉపయోగించారు. అలాగే, కథానాయకుడు తన చేతుల్లో శివుడిని సూచించే డమరుకం పట్టుకున్నాడు. ఈ చిత్రంలో కథానాయకుడు ధర్మాన్ని రక్షించడానికి మరియు ధర్మం కోసం పోరాడటానికి శివుడు, విష్ణువుల యొక్క రూపంగా కనిపిస్తాడు.

'హరి హర వీరమల్లు' సినిమాను ఎ.ఎం. రత్నం అత్యధిక బడ్జెట్ తో భారీస్థాయిలో నిర్మించారు. భారీ చిత్రాల నిర్మాతగా పేరుగాంచిన ఎ.ఎం. రత్నం.. గతంలో కూడా ఇలా అత్యధిక బడ్జెట్ తో నిర్మించిన చిత్రాలతో ఘన విజయాలను సొంతం చేసుకున్నారు. 'హరి హర వీరమల్లు'పై కూడా ఆయన ఎంతో నమ్మకంతో ఉన్నారు. అందుకే ఓవర్సీస్, హిందీ తప్ప సినిమాకి సంబంధించిన మిగతా హక్కులను అమ్మడానికి ఎ.ఎం. రత్నం సిద్ధమవ్వ లేదు.

అసలే పవన్ కళ్యాణ్ మొదటి పాన్ ఇండియా సినిమా, దానికితోడు సనాతన ధర్మ పరిరక్షణ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం కావడంతో 'హరి హర వీరమల్లు'పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇటీవల విడుదలైన ట్రైలర్ అందరినీ విశేషంగా ఆకట్టుకొని.. అంచనాలను రెట్టింపు చేసింది. దాంతో ఈ చిత్ర హక్కులను దక్కించుకోవడానికి తీవ్ర పోటీ నెలకొంది. ఎందరో పంపిణీదారులు ఇప్పటికే నిర్మాతను సంప్రదించారు. భారీ మొత్తాన్ని చెల్లించి, హక్కులను పొందేందుకు వారు సిద్ధంగా ఉన్నారు. సినిమాని భారీస్థాయిలో రూపొందిస్తే.. హక్కుల రూపంలో ఉత్తమ ధరలను పొందగలమని నిర్మాతలు నమ్మారు. అందుకే ఎక్కడా రాజీ పడకుండా 'హరి హర వీరమల్లు'ను అత్యంత భారీస్థాయిలో నిర్మించారు.



నిర్మాతల నమ్మకం నిజమై.. చిత్ర పంపిణీ హక్కులు భారీ ధర పలుకుతున్నాయి. ప్రేక్షకులు కూడా వెండితెరపై ఈ చిత్రాన్ని చూసి అనుభూతి పొందటం కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నారు.
'హరి హర వీరమల్లు' చిత్రం జూలై 24వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

## రంగ రంగ వైభవంగా కళామందిర్ 17వ వార్షికోత్సవ వేడుక

కళామందిర్ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవాలను ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా హైదరాబాదులో అట్టహాసంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుక రాజకీయవేత్తలు, సినీ ప్రముఖులు, వ్యాపార నిపుణులు, సామాజిక సేవకర్తలు, కళామందిర్ ఫౌండేషన్ నిర్వాకులతో కన్నుల పండుగగా జరిగింది.

ఈ వేడుకలో సినీ నటుడు కమెడియన్ అలీ మాట్లాడుతూ.. మనం ఎంతకాలం బతకామని కాదు, ఎంత సేవ చేసాము అనేదే ముఖ్యం అలాగే కళామందిర్ బ్రదర్స్ కూడా ఎన్ని బ్రాంచీలు పెట్టామని కాదు, ఎంతమందికి సేవ చేసాము అనేదే వారికి ముఖ్యమన్నారు. ప్రతి సంవత్సరం కళామందిర్ వార్షికోత్సవ వేడుకను ఎంతో బ్రహ్మాండంగా చేస్తూ.. ఎంతోమంది దివ్యాంగులకు సేవ చేస్తారు. ఆర్థిక సాయం చేస్తారు అందుకేనేమో కళామందిర్ ఇలా వెలిగిపోతుంది అని అన్నారు.
ప్రముఖ రచయిత బివిఎస్ రవి మాట్లాడుతూ.. ముందుగా కళామందిర్ ఫౌండర్ ప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపుతూ . దినదిన ప్రవర్తమానంగా స్టాక్ మార్కెట్లో కూడా సంచలనాలు సృష్టిస్తున్నారు అని అన్నారు. ఇక కళామందిర్ ఇలా దేదీప్యమానంగా వెలగడానికి మహిళలే




కారణమని.. అందులో భాగంగా ప్రసాద్ గారి వెన్నంటి ఉండే తమ కుటుంబంలోని ఆరు మంది మహిళలతో పాటు కళామందిర్ కుటుంబంలో ఉన్న మహిళలు కూడా కారణమని అన్నారు.
సినీ నటుడు మంచు మనోజ్ మాట్లాడుతూ కళామందిర్ వేడుక చాలా బ్రహ్మాండంగా, కన్నుల పండుగగా ఉందని అన్నారు. అలాగే ప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
కళ్యాణ్ గారు వేడుక గురించి చెప్పినప్పుడు చాలా ఆనందం వేసింది కచ్చితంగా ఈ వేడుకలో భాగస్వామ్యం కావాలని అనుకున్నట్లు తెలిపారు. కళామందిర్ బిజినెస్ పరంగా ఎదగడమే కాదు ఎంతోమందికి సేవ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఒక బ్రాంచ్ తో మొదలైన కళామందిర్ ప్రయాణం నేడు దేశవ్యాప్తంగా 60 బ్రాంచ్ లకు చేరడం అంటే అది కళ్యాణ్, ప్రసాద్ గార్ల కృషి పట్టుదల అన్నారు.

డైరెక్టర్ బాబి కొల్లి మాట్లాడుతూ ఇలాంటి బర్త్ డేలు ప్రసాద్ గారు వంద సంవత్సరాలు జరుపుకోవాలని, ఖచ్చితంగా జరుపుకుంటారు అన్నారు. ప్రసాద్ గారు కావాలంటే ఏ దుబాయిలోనో కోట్లు ఖర్చుపెట్టి జన్మదిన వేడుకలు చేసుకోవచ్చు కానీ, గత 17 సంవత్సరాలుగా కళామందిర్ కుటుంబ సభ్యులతో.. ఎంతోమంది దివ్యాంగులకు సేవలందిస్తూనే తన పుట్టినరోజును జరుపుకుంటున్నారు.. అది ఆయన గొప్పతనం అన్నారు.
కచ్చితంగా ప్రసాద్ గారు చేసే సేవా కార్యక్రమాలు అన్ని ఎంతోమందికి స్ఫూర్తిదాయకం అన్నారు.
సినీ నటుడు శ్రీ విష్ణు మాట్లాడుతూ చాలామంది డబ్బు సంపాదిస్తారు, చదువుకుంటారు గొప్ప గొప్ప ప్రదేశాలకు వెళ్తారు.. కానీ ఇలా సేవ చేయాలని చాలా తక్కువ మందికి అనిపిస్తుంది. అందుకు ప్రసాద్ గారు హృదయం చాలా గొప్పది అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకెన్నో చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అన్నారు.

## పెడ్రో పాస్కల్ మాట్లాడుతూ మాట్లాడుతూ కాలం వెనక్కి వెళ్లిపోయాడు - ఫాంటాస్టిక్ ఫోర్ మేకర్స్ బ్రేక్ చెప్పారు!

పెడ్రో పాస్కల్ ది ఫెంటాస్టిక్ ఫోర్: ఫస్ట్ స్టెప్స్ తో జట్టు నాయకుడిగా మిస్టర్ ఫెంటాస్టిక్ / రీడ్ రిచర్డ్స్ గా తన మార్వెల్ అరంగేట్రం చేయడానికి సిద్ధంగా ఉన్నాడు. MCU యొక్క ఆరవ దశను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న ఈ చిత్రం జూలై 25న ఇంగ్లీష్, హిందీ, తమిళం మరియు తెలుగు భాషలలో భారతీయ థియేటర్లలోకి రానుంది.



ఈ చిత్రం కోసం ప్రపంచవ్యాప్త ప్రమోషన్ల సందర్భంగా, పెడ్రో పాస్కల్ ఒక ఆసక్తికరమైన కథను పంచుకున్నాడు. వానిటీ ఫెయిర్‌తో మాట్లాడుతూ, పెడ్రో 1960ల యాసకు కట్టుబడి ఉన్నప్పుడు తన 100% ఇచ్చానని, కానీ సిబ్బంది అతన్ని వెనక్కి లాగుతూనే ఉన్నారని అన్నారు. నేను బాగా చేశానో లేదో నాకు తెలియదు, వారు నన్ను చాలా మిడ్–అట్లాంటిక్, 60ల ప్రారంభంలో జరిగిన చర్చ నుండి వెనక్కి లాగుతూనే ఉండాల్సి వచ్చింది. ఆ రకమైన మాండలికంతో మాకు సహాయం చేయబోయే మాండలిక కోచ్ వారికి ఉన్నాడు." పెడ్రో ఇంకా ఇలా అన్నాడు, "నేను దానిని చాలా బాగా తీసుకున్నాను, వారు నన్ను పక్కకు లాగవలసి వచ్చింది... వారు 'మీలాగే మాట్లాడండి' అని అన్నారు. నేను ఆ యుగంలోకి ప్రవేశించినందున నేను అలా చేయడం లో చాలా కష్టపడ్డాను, అది నాకు అడుగు పెట్టవలసిన విషయం, ఎందుకంటే ఇది మనం ఇంతకు ముందు చూసిన దానికంటే భిన్నంగా ఉంటుంది. వారు సృష్టించినది మనం చూడనిది." మాట్ షక్మాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సూ స్టార్మ్‌గా వెనెస్సా కిర్బీ, జానీ స్టార్మ్‌గా జోసెఫ్ క్విన్, బెన్ గ్రిమ్‌గా ఎబోన్ మోస్–బాచ్రాచ్, గెలాక్టస్‌గా రాల్ఫ్ ఇనేసన్ మరియు సిల్వర్ సర్ఫర్‌గా జూలియా గార్నర్ కూడా నటించారు.

## జూలై 18న తెలుగు, హిందీ భాషల్లో ZEE5 లోకి రాబోతోన్న బ్లాక్ బస్టర్ హిట్ చిత్రం 'భైరవం'

భారతదేశపు ప్రముఖ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ ZEE5 తన వీక్షకులు, సబ్ స్క్రైబర్ల కోసం ఎప్పుడూ అద్భుతమైన వినోదాన్ని అందిస్తూ ఉంటుంది. తెలుగులో విజయవంతమైన ఒరిజినల్ షోలు, చిత్రాలతో ఆకట్టుకునే ZEE5 ఇప్పుడు 'భైరవం' సినిమాతో అలరించనుంది. బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ హీరోలుగా విజయ్ కనకమేడల తెరకెక్కించిన చిత్రం 'భైరవం' మే 30న థియేటర్లో రిలీజ్ అయింది. ఈ చిత్రంలో ఆదితి శంకర్, దివ్యా పిళ్లై, ఆనంది ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ మూవీకి థియేటర్లో మంచి రెస్పాన్స్ వచ్చింది. బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ త్రయం చేసిన పర్ఫామెన్స్‌కి ఆడియెన్స్ ఫిదా అయ్యారు.

ప్రస్తుతం 'భైరవం' మూవీ జూలై 18న ఈ చిత్రం జీ5లోకి రాబోతోంది. తెలుగు, హిందీ భాషల్లో 'భైరవం' మూవీ జీ5లో ఆడియెన్స్‌కి అందుబాటులో ఉండనుంది. థియేటర్లో మంచి ఆదరణను దక్కించుకున్న ఈ చిత్రం ఇక ఓటీటీ ఆడియెన్స్‌ను మెప్పించేందుకు రానుంది.



వెయ్యి కోట్లు విలువైన వారాహి అమ్మవారి ఆలయ భూముల మీద రాజకీయ నాయకుడు కన్నువేయడం, ఆ భూమిని కాపాడేందుకు ధర్మకర్త ముగ్గురు హీరోల చేసే ప్రయత్నాలు ఏంటి? ఈ ముగ్గురు హీరోల పాత్రలు చివరకు ఎలా ముగుస్తాయి? ఈ క్రమంలో ఎవరెవరు ఏ దారిని ఎంచుకుంటారు? అన్నది ఆసక్తికరంగా ఉంటుంది.

ఈ చిత్రానికి హరి కె వేదాంతం సినిమాటోగ్రఫర్‌గా, శ్రీ చరణ్ పాకాల సంగీత దర్శకుడిగా, చోటా కె.ప్రసాద్ ఎడిటర్‌గా పని చేశారు. జూలై 18 నుంచి 'భైరవం' చిత్రాన్ని జీ5లో తప్పక చూడండి.

## ఘనంగా సినీ ప్రముఖుల సమక్షంలో "పోలీస్ వారి హెచ్చరిక" ట్రైలర్ లాంచ్

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్ధన్ నిర్మాతగా తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంలో రూపొందిన "పోలీస్ వారి హెచ్చరిక" ట్రైలర్ ను ప్రముఖ సినీ పెద్దల సమక్షంలో లాంచ్ చేయడం జరిగింది. ఈ చిత్రానికి కిషన్ సాగర్, నళినీ కాంత్ సినిమాటోగ్రాఫర్స్ గా పనిచేయగా గజ్వేల్ వేణు ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. శివ శర్వాణి ఈ చిత్రానికి ఎడిటింగ్ వర్క్ చేశారు.




ఈ సందర్భంగా కేవీఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. మనమంతా ఇక్కడికి వచ్చామంటే కారణం బాబ్జి మీద ఉన్న గౌరవం. చిత్ర బృందం అందరికీ ఆల్ ద బెస్ట్. అలాగే ఆర్మీ నుండి వచ్చిన నిర్మాత జనార్ధన్ గారితో కలిసి క్రమశిక్షణతో ఈ సినిమాను చేసి ఉంటారు అనుకుంటున్నాను. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటి ఇంద్రజ మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. నేను ఈ ఈవెంట్ కు బాబ్జి గారి కోసం ఈ కార్యక్రమానికి వచ్చాను. నా ప్రతి పుట్టిన రోజుకు నన్ను విష్ చేసే సుధాకర్ గారికి ధన్యవాదాలు. జనార్ధన్ గారికి ఈ సినిమాతో మంచి విజయం రావాలి అని కోరుకుంటున్నాను. సినిమా విజయం సాధించేందుకు మీడియా వారు అండగా నిలబడాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటుడు శుభలేఖ సుధాకర్ మాట్లాడుతూ... "ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి నా నమస్కారం. సాధారణంగా చిన్ననాటి నుండి మనల్ని పెద్దవారు ఏదో ఒక విషయంలో హెచ్చరిస్తూ ఉంటారు. దానిని మనం మంచికి తీసుకుని ముందుకు వెళ్తే జీవితం ప్రశాంతంగా ఉంటుంది. పోలీసు వారు ఏదైనా హెచ్చరించినప్పుడు దానిని పాటిస్తే అది మనకే మంచిది. ఈ సినిమాలో అన్ని కోణాలు ఉన్నాయి. ఈ సినిమాకు అందరి ఆశీస్సులు ఉండాలి. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

దర్శకుడు సముద్ర మాట్లాడుతూ... "ఈ సినిమాకు ప్రేక్షకుల నుండి ఒక ఆదరణ లభిస్తుందని కోరుకుంటున్నాను.
సినిమాలో చాలా మంచి ఆర్టిస్టులు నటించారు. మంచి కథతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు బాబ్జి. జులై 18వ తేదీన ప్రేక్షకులు ముందుకు రానున్న ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ... "పోలీస్ వారి హెచ్చరిక చిత్ర ట్రైలర్ లంచ్ ఈవెంట్ కు వచ్చిన అందరికీ నా నమస్కారం. నేను జీవితంలో ముగ్గురు నమ్ముకున్నాను. తల్లిదండ్రులను, భారతదేశాన్ని అలాగే ఇప్పుడు కళామతల్లిని. నేడు నన్ను కళామతల్లి నిలబెడుతుంది అని నమ్ముతున్నాను. జూలై 18వ తేదీన సినిమాలు అందరూ చూసి మంచి విజయాన్ని అందిస్తారని కోరుకుంటున్నాను" అన్నారు.

దర్శకుడు బాబ్జి మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారం. సినిమాల కోసం పనిచేసేవారు తాము చేసిన సినిమా విడుదలైన ప్రతిసారి పుడుతూనే ఉంటారు. సినిమా కోసమే పుట్టామని భావిస్తాము. జూలై 18వ తేదీన ప్రేక్షకుల ముందుకు ఈ సినిమా వస్తుంది. అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను" అంటూ ముగించారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756